# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948

సంపుటి : 01 సంచిక : 314, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం - 18 - మార్చి - 2025
Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## పవన్ కు దక్షిణాది బాధ్యతలు.. బీజేపీ భారీ స్కెచ్?



2లో

- దక్షిణాదిలో బీజేపీ బలంగా ఉన్న రాష్ట్రం ఒక్కటీ లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది
- హిందీ ప్రభావం, ఉత్తరాది నేతల పెద్దరికాన్ని వ్యతిరేకించి తమిళులు పవన్ ను వ్యతిరేకించకపోవచ్చని బీజేపీ పెద్దలు భావిస్తున్నారు
- దక్షిణాదికి చెందిన పవన్ ఏపీలో అధికారంలోకి వచ్చాక తన సమర్థతను నిరూపించుకుంటున్నారు
- ఐదు దక్షిణాది రాష్ట్రాల్లో పవన్ ప్రభావం చాటేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్లాన్

అమరావతి : బీజేపీ ఆపరేషన్ సౌత్ ముమ్మురం చేసిందా? అనే అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. దక్షిణాదిలో పెద్దగా ప్రభావం చూప లేని బీజేపీ.. ఆయా రాష్ట్రాలపై పట్టుబిగిం చేందుకు ప్రాంతీయ పార్టీలపై ఆధారపడాల్సివస్తోంది. ముఖ్యంగా దక్షిణాదిలో ఉన్న ఐదు రాష్ట్రాల్లో కేవ లం ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే బీజేపీ భాగస్వామ్యంతో ప్రభుత్వం కొనసాగుతోంది.

# రాయలసీమ రతనాల సీమగా మారడం ఖాయం

## 2047 నాటికి ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకనామీగా మారటమే లక్ష్యం



1990 లోనే సమైక్యాంధ్ర ప్రదేశ్ కోసం విజన్ 2020 తీసుకొచ్చామని, చెప్పిన దానికంటే ఎక్కువ ప్రయోజనమే ఉమ్మడి రాష్ట్రానికి కలిగిందని వెల్లడించారు. ప్రధాని మోదీ వికసిత భారత్-2047ని అమలు చేస్తున్నారని, మనం స్వర్ణాంధ్ర విజన్-2047ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేలను భాగస్వాములుగా చేస్తూ నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్లకు రూపకల్పన చేస్తున్నట్టు వివరించారు. 2047 నాటికి ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారడమే లక్ష్యమని, తలసరి ఆదాయం రూ.55 లక్షలు సాధించేలా విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేశామని అన్నారు.

అమరావతి : స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్ పై నేడు ఏపీ అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, 10 సూత్రాలు నిర్దేశించుకుని స్వర్ణాంధ్ర విజన్ వైపు అడుగులేస్తున్నామని చెప్పారు. తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలతో దేశం అభివృద్ధి బాటలో ముందుకు పోతోందని... ఈ సంస్కరణల్లో ఒక శాతం నా భాగస్వామ్యం ఉన్నందుకు గర్విస్తున్నానని చంద్రబాబు తెలిపారు. 2047 నాటికి ప్రపంచవ్యాప్తంగా భారతీయులు నెంబర్ వన్ గా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి అప్పటికి వందేళ్లు పూర్తవుతాయని పేర్కొన్నారు. పేదరికం లేని సమాజం, టెక్నాలజీ, పీ4 వంటి అంశాలను విజన్ డాక్యుమెంట్ లో పొందుపరిచామని తెలిపారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మున్సిపాలిటీ, మండలాల వారీగా విజన్ ప్రణాళిక సిద్ధమైందని అన్నారు. సచివాలయం యూనిట్ గా మిగతా..2లో

- అందులో ఒక శాతం నా భాగస్వామ్యం ఉన్నందుకు గర్విస్తున్నా: సీఎం చంద్రబాబు
- కొనసాగుతున్న ఏపీ అసెంబ్లీ సమావేశాలు
- సభలో స్వర్ణాంధ్ర విజన్ పై లఘు చర్చ
- 10 సూత్రాల ఆధారంగా విజన్ అమలు చేస్తున్నామన్న చంద్రబాబు
- ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించాల్సి ఉంది
- కుటుంబ జీవన ప్రమాణాలు పెరిగేలా ఆర్థిక స్వావలంబన దిశగా కృషి
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు సాధించేలా లక్ష్యం

## పాక్ ఎప్పుడూ భారత్‌తో శత్రుత్వమే కోరుకుంటోంది: ప్రధాని మోదీ



వివరాలు 2లో..

న్యూఢిల్లీ : భారత్, చైనా వివాదంలో శాంతి కోసమే తాము కృషి చేస్తున్నామన్నారు ప్రధాని మోదీ. ఉక్రెయిన్, రష్యా యుద్ధం ముగింపు చర్చల ద్వారానే సాధ్యమని మరోసారి స్పష్టం చేశారు. గోద్రా అల్లర్ల అంశంలో తాము నిర్దోషులమని కోర్టు తేల్చిందన్నారు.

## ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్.. ఉగాది కానుకగా.. సరికొత్త పథకం..

అమరావతి : ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో సీఎం చంద్రబాబు నాయుడు తన గత రాజకీయ అను భవాలను పంచుకుంటూ, 2004, 2019 ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ చేశారు. "ఆ రెండు ఎన్ని కల్లో నన్నెవరూ ఓడించలేదు. కానీ, ఆ ఓటమికి తానే కారణం" అని ఆయన స్వయంగా అంగీకరించారు. కొన్ని కీలక పనులు పూర్తిచేయలేకపోవడం వల్ల ప్రజలు తమను తిరస్కరించారని వ్యాఖ్యానించారు.



2

## సునీతా విలియమ్స్ హెూం కమింగ్..
## భూమికి తిరిగొచ్చేస్తున్నారోచ్..



2

న్యూఢిల్లీ : 9 నెలుగా అంతరిక్షంలో చిక్కుకుపోయిన సునీతా విలియమ్స్ అండ్ టీమ్%ా%భూమ్మీదకు రావడానికి రంగం సిద్ధం అవుతోంది. ఆమె రాకకు కౌంట్‌డౌన్ షురూ అయింది. ఎంతోమంది, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న టైమ్ దగ్గర పడుతోంది. అతి కొద్ది రోజుల్లో ఆమె సురక్షితంగా భూమి మీదకు ల్యాండ్ కాబోతున్నారు. అయితే ఆమె భూమి మీదకు వచ్చాక.



2

## ఆకాశానికి నిచ్చెన!

- భూమిపై నుంచి అంతరిక్షానికి ఎలివేటర్
- 36,000 కిలోమీటర్ల ఎత్తు నుంచి కేబుళ్లు
- రాకెట్ల అవసరం లేకుండానే స్పేస్‌కు
- పేలోడ్లు తీసుకెళ్లొచ్చు.. మానవులూ వెళ్లొచ్చు
- భవిష్యత్తులో వాస్తవ రూపం దాల్చే అవకాశం

ఢిల్లీ : చందమామ కథలో చదివినట్టు రెక్కల గుర్రం వేసుకొని ఆకాశంలో ఎగరాలని ఉందా? పక్షుల్లా రెక్కలు కట్టుకొని నింగిలో విహరించాలని కలలు కంటున్నారా? మిగతా..2లో

# అందుకే తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగించాం!

## రాష్ట్రాల్లో ఒకే పేరుపై విశ్వవిద్యాలయాలు, సంస్థలు ఉంటే పరిపాలనాపరమైన సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం





2లో

- పాలనాపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పేరు మార్చినట్లు వెల్లడి
- తెలంగాణ ఏర్పడిన తర్వాత చాలా యూనివర్సిటీల పేర్లు మార్చుకున్నట్లు వెల్లడి
- రోశయ్య, ఆర్యవైశ్య సమాజం పట్ల ప్రభుత్వానికి గౌరవం, నమ్మకం ఉందన్న ముఖ్యమంత్రి

హైదరాబాద్ : తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించి సురవరం ప్రతాప్ రెడ్డి పేరును పెట్టడానికి గల కారణాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. తెలుగు రాష్ట్రాల్లో ఒకే పేరుపై విశ్వవిద్యాలయాలు, సంస్థలు ఉంటే పరిపాలనాపరమైన సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. అందుకే మన రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, సంస్థలకు తెలంగాణకు సంబంధించిన పేర్లు పెడు తున్నట్లు చెప్పారు. శాసనసభలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్, తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు తదితర బిల్లులు ప్రవేశపెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చాలా విశ్వవిద్యాలయాలకు పేర్లు మార్చుకున్నామని గుర్తు చేశారు. పరిపాలనా సౌలభ్యం కోసమే ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు, కాళోజీ నారాయణరావు పేర్లు పెట్టుకున్నట్టు తెలిపారు. అలాగే పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి మిగతా..2లో



2

## తెలంగాణ బడ్జెట్ సమావేశాలు నేడు సభలో ఐదు కీలకబిల్లుల ఆమోదం!

## బీఆర్ఎస్ నుంచి తిరిగి టీఆర్ఎస్ గా..



వివరాలు 2లో..

- ఇరవై ఐదో ఏట అడుగు...
  2001 ఏప్రిల్ 27వ తేదీన తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడింది
- కేసీఆర్ ముఖ్యనేతలతో జరిగిన సమావేశంలో తన అభిప్రాయాన్ని కూడా వెల్లడి
- దాదాపు పదమూడేళ్ల పోరాటంలో కేసీఆర్ రక్తం చిందించకుండా రాష్ట్రాన్నిసాధించగలిగారు
- అంటే ఈ ఏడాది ఏప్రిల్
  27వ తేదీ నాటికి ఇరవై ఐదో ఏట అడుగుపెడుతుంది

హైద రాబాద్ : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బీఆర్ఎస్ పేరును మార్చేందుకు పార్టీ అధినేత కేసీఆర్ సిద్ధమయి నట్లు తెలిసింది. బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల సందర్భంగా ఈ ప్రకటన చేయను న్నారని సమాచారం. వరంగల్ లో తిరిగి తెలంగాణ రాష్ట్ర సమితిగా ప్రకటించనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఏప్రిల్ 27వ తేదీన రజతోత్సవ వేడుకలు వరంగల్ వేదికగా జరగనున్నాయి. ఈ సభకు దాదాపు ఐదు నుంచి ఆరు లక్షల మంది కార్యకర్తలను సమీకరించాలని నిర్ణయిం చారు. ఈ సభలోనే బీఆర్ఎస్ నుంచి తిరిగి టీఆర్ఎస్ గా మారుతుందని ముఖ్య నేతలు చెబుతున్నారు. ఈ మేరకు కేసీఆర్ మిగతా..2లో

## వైసీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో రూ. 250 కోట్ల అవినీతి: పవన్ కల్యాణ్



- ఉపాధి హామీ నిధుల దుర్వినియోగంపై అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు
- ఆ సమయంలో మాట్లాడిన డిప్యూటీ సీఎం
- మొత్తం రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు ఇచ్చిన నివేదికల ద్వారా వెల్లడైందన్న పవన్

అమరావతి : ఏపీ ఉపాధి హామీ పథకంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భారీగా అవినీతి జరిగిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసెంబ్లీలో ఆరోపించారు. ఉపాధి హామీ నిధుల దుర్వినియోగంపై అసెంబ్లీలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు.

## రేవంత్.. నువ్వు దాటిన రేఖలు బయట పెట్టాలా?: కేటీఆర్



2లో

- తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయి మాదిరి తయారైంది
- కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రేవంత్ ఒప్పుకున్నాడు
- గాసిప్స్ బంద్ చేసి.. రేవంత్ రెడ్డి గవర్నరెన్స్ పై దృష్టి పెట్టాలి

## కేటీఆర్ తో కలిసిన తీన్మార్ మల్లన్న ?



2

హైదరాబాద్: కేటీఆర్ ను కలిశారు తీన్మార్ మల్లన్న. బీసీ బిల్లుపై సభలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీయాలి అని కోరారు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న. అయితే.. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విజప్తిని విన్న కేటీఆర్... సానుకూలంగా స్పందించారు.

## వారిద్దరూ సేమ్ టూ సేమ్ - మహా సీఎంపై కాంగ్రెస్ కామెంట్స్



2

ఢిల్లీ : : మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పై ఆ రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ హర్షవర్ధన్ సప్కల్ విమర్శలు గుప్పించారు. ఫడ్నవీస్ ని ఔరంగజేబుతో పోల్చడం రాజకీయంగా ప్రకంపనలు రేపింది.

## మోదీకి చంద్రబాబు స్పెషల్ రిక్వెస్ట్ - ఆమోదిస్తే, గేమ్ ఛేంజర్..!!

అమరావతి : ఏపీలో కీలక ఘట్టానికు రంగం సిద్ధం అవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు (మంగళవారం) ఢిల్లీ వెళ్లనున్నారు. ఈ నెల 18న ప్రధాని మోదీతో సమావేశం కానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు పూర్తయింది. దీంతో, పాలనా పరంగా నిర్ణయాలను వేగవంతం చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. అందులో భాగంగా ఈ సారి ఢిల్లీ పర్యటన కీలకంగా మారుతోంది. మోదీ తో భేటీ వేళ చంద్రబాబు స్పెషల్ రిక్వెస్ట్ చేసేందుకు సిద్దమైనట్లు తెలుస్తోంది. ప్రధాని మోదీ ఈ మేరకు అంగీకారం తెలిపితే ఏపీకి కీలక మలుపు అయ్యే అవకాశం కనిపిస్తోంది.

ఢిల్లీకి చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పర్యటనకు ఢిల్లీ వెళ్లనున్నారు. రేపు (మంగళవారం) మధ్నాహ్నం చంద్రబాబు ఢిల్లీ వెళ్తున్నారు.



వివరాలు 2లో..

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
మంగళవారం - 18 - మార్చి - 2025

## సునీతా విలియమ్స్ హోం కమింగ్..

# భూమికి తిరిగొచ్చేస్తున్నారోచ్..

మొదటి పేజి తరువాయి

మరో పరీక్ష ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ లోఉన్న సునీతా విలియమ్స్ బృందాన్ని కలుసుకున్నారు తాజాగా వెళ్లిన నలుగురు వ్యోమగాములు. డాకింగ్, హ్యాచ్ ఓపెనింగ్ ప్రక్రియ విజయవంతం కాగానే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించారు వ్యోమగాములు. ఆ నలుగురికి స్వాగతం పలికింది సునీతా విలియమ్స్ టీమ్. ఆలింగనాలు, కరచాలనాలతో తొమ్మిది నెలల ఒత్తిడి తొలగినట్లయింది. ప్రస్తుతం %×ూా%లో మొత్తం 11 మంది వ్యోమగాములు ఉన్నారు. సునీతా విలియమ్స్, బుచ్‌విల్మోర్ రెండురోజుల పాటు హ్యాండోవర్ ప్రక్రియ చేపడతారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నిర్వహణ బాధ్యతలను ఇతర వ్యోమగాములకు అప్పగిస్తారు. హ్యాండోవర్ ప్రక్రియ తర్వాత భూమికి సునీతా, విల్మోర్ ద్వయం చేరుతుంది. వీరిద్దరూ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ క్యాప్సూల్‌లో క్షేమంగా భూమికి చేరడం కోసం ఫ్లోరిడాలో అన్ని ఏర్పాట్లు చేశారు. అంతరిక్షంలో 9 నెలలు గడపడం ఒక ఎత్తు అయితే, భూమ్మీదకు వచ్చిన తర్వాత సునీతా విలియమ్స్‌కు చాప్టర్-2 టెస్ట్ మొదలవుతుంది. అత్యంత కఠిన పరీక్షను ఆమె ఎదుర్కోవాల్సి ఉంటుంది. గురుత్వాకర్షణ ఏమాత్రం లేని అంతరిక్షంలో ఇన్నాళ్లు గడిపి, తిరిగి భూమ్మీదకు వచ్చిన తర్వాత, ఆ వ్యోమగాముల పరిస్థితి ఏంటో చూద్దాం. భూమ్మీదకు తిరిగి వచ్చాక సునీత అండ్ టీమ్.. ఈ సిట్యువేషన్‌ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇక అంతరిక్షం నుంచి వచ్చే వ్యోమగాములపై రేడియేషన్ ప్రభావం ఎలా ఉంటుందనేది కూడా కీలకంగా మారింది. భూ వాతావరణంతోపాటు, అయస్కాంత క్షేత్రం%ఔ% మనల్ని రేడియో ధార్మిక ప్రభావం నుంచి రక్షిస్తాయి. అయితే, వ్యోమగాములకు ఇలాంటి రక్షణ అంతరిక్షంలో ఉండదు. ఈ పరిస్థితుల్లో సునీతా విలియమ్స్, విల్మోర్ ఆరోగ్యంపై నాసా ఫోకస్ చేసింది.

# ఆకాశానికి నిచ్చెన!

మొదటి పేజి తరువాయి

ఆకాశానికి నిచ్చెన వేసి నక్షత్రాలను లెక్కపెట్టాలని అనుకుంటున్నారా? చందమామ కథల్లో లాగా రెక్కల గుర్రం, పక్షుల్లా రెక్కలంటే సాధ్యపడకపోవచ్చు గానీ, ఆకాశానికి నిచ్చెన వేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. ఎంచెక్కా కేబుళ్ల సాయంతో ఎలివేటరో, లిఫ్టో ఎక్కి చందమామను దగ్గర్నుంచి వీక్షించే గడియలు రాబోయే దశాబ్దాల్లో మనం చూసినా ఆశ్చర్యపోనక్కర్లేదు. సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో మాత్రమే జరిగే ఈ అసాధ్యాన్ని సుసాధ్యం చేయడం కష్టమేమీ కాదని శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

రష్యన్ శాస్త్రవేత్త కల సాధ్యపడేనా?

స్పేస్ ఎలివేటర్ ఆలోచన ఇప్పటిది కాదు. 1895లో రష్యన్ శాస్త్రవేత్త కొన్‌స్టాంటిన్ సియోల్కోవ్‌స్కీ ఇలాగే కలలు గన్నారు. భూమిపై నుంచి 36 వేల కిలోమీటర్ల ఎత్తులో భూ స్థిర కక్ష్యలో ఉండే ఓ ఉపగ్రహం అతి భారీ కేబుల్‌ను స్థిరంగా పట్టుకొని ఉంచుతుంది. ఇది ఎల్లప్పుడూ ఒకే ప్రదేశంలో, అంటే భూమధ్య రేఖ వద్ద తిరుగుతుంది. అంతరిక్షం నుంచి ఒక కేబుల్ భూమికి వేలాడుతూ ఉంటుంది. గురుత్వాకర్షణ శక్తి, సెంట్రిఫ్యూయల్ ఫోర్స్ దీన్ని పడిపోకుండా స్థిరంగా ఉంచుతాయి. సముద్రంలో నౌక లంగరు వేసినట్టే.. ఈ కేబుల్ భూమిపై పర్వతం లేదా టవర్ లేదా సముద్రంలో మొబైల్ టవర్‌కు లంగర్ వేసి ఉంటుంది. విద్యుత్తు సాయంతో ఎలివేటర్ లేదా లిఫ్ట్‌లో వెళ్లినట్టు వ్యోమగాములు ఆ కేబుల్‌ను అధిరోహిస్తారు. ఉపగ్రహాలు, ఇతర సామగ్రి, మానవులను కూడా అంతరిక్షంలోకి తీసుకెళ్తారు. రాకెట్ అవసర లేకుండా, అతి తక్కువ ఖర్చుతో ఎలాంటి కాలుష్యం లేకుండా ఇది పని చేస్తుంది. అలా వెళ్లాలంటే ఆ కేబుల్ కచ్చితంగా స్టీల్ కంటే 50 రెట్లు దృఢంగా ఉండాలి. అందుకు కార్బన్ నానోట్యూబ్స్ లేదా గ్రాఫీన్ లాంటి పదార్థాలు అవసరం. కేబుల్ నిర్మాణం పడిపోతుందని భయపడాల్సిన అవసరమే లేదు. ఎందుకంటే, కేబుల్ ద్రవ్యరాశిలో 1 శాతం బరువున్న పేలోడ్లను ఎలాంటి ఇబ్బంది లేకుండా పైకి చేర్చవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ స్పేస్ ఎలివేటర్ కల గనుక ఆచరణలోకి వస్తే అంతరిక్ష యాత్రలు సర్వసాధారణం అయిపోతాయి. అంతరిక్ష పరిశోధనల్లో పురోగతి, రోజురోజుకు వస్తున్న టెక్నాలజీ దృష్ట్యా రాబోయే దశాబ్దాల్లో ఇది సాకారం కావొచ్చని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

## పాక్ ఎప్పుడూ భారత్‌తో శత్రుత్వమే కోరుకుంటోంది: ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

ఆర్ఎస్ఎస్ ద్వారానే తన జీవితానికి ఒక అర్థం దొరికిందన్నారు. ఏఐ పరిశోధకుడు లెక్స్ ఫ్రిడ్‌మెన్‌తో సాగిన పాడ్‌కాస్ట్‌లో అనేక అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు మోదీ. ఆసియా దేశాల్లో భాగమైన పాకిస్తాన్ ఎప్పుడూ తమతో శత్రుత్వాన్ని మాత్రమే కోరుకుంటోందని ప్రధాని నరేంద్రమోదీ విమర్శించారు. వారితో ఎప్పుడూ శాంతి చర్చలకోసం ప్రయత్నించినా అది విఫలయత్నంగానే మిగిలిపోయిందన్నారు. లెక్స్ ఫ్రిడ్ మ్యాన్‌తో జరిగిన పాడ్ కాస్ట్‌లో అనేక అంశాలపై స్పందించారు. 2020లో సరిహద్దులో ఉద్రిక్తతలు ఏర్పడిన తర్వాత, ఇప్పుడు రెండు దేశాలూ పరిస్థితులను మళ్లీ సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాయని చెప్పారు. ఆర్ఎస్ఎస్ ద్వారా తన జీవితానికి ఒక లక్ష్యం దొరికిందన్నారు ప్రధాని మోదీ %=ూా% సేవా భావం, రామకృష్ణ మిషన్, స్వామి వివేకానంద బోధనలు తన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించాయని వెల్లడించారు. గోద్రా అల్లర్ల విచారణ సమయంలో తమ రాజకీయ ప్రత్యర్థులు కేంద్రంలో అధికారంలో ఉన్నారన్నారు ప్రధాని మోదీ. ఈ అంశంలో తమపై అనేక రకాలుగా దుష్ప్రచారం చేశారన్నారు. వాళ్లు ఎంత ప్రయత్నించినా, న్యాయవ్యవస్థ రెండుసార్లు ఈ యవ్యవస్థ రెండుసార్లు ఈవిషయాన్ని లోతుగా పరిశీలించి, తమను నిర్దోషులుగా తేల్చిందని గుర్తు చేశారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు చర్చల ద్వారానే సాధ్యమని ప్రధాని మోదీ అన్నారు. మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ యుద్ధాన్ని ముగించేందుకు రెండు దేశాలు చర్చలకు సిద్ధం కావాలని సూచించారు. ఇక అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన మొదటి టర్మ్‌తో పోలిస్తే, రెండో టర్మ్‌లో మరింత సన్నద్ధంగా కనిపిస్తున్నారని మోదీ తెలిపారు. ఈసారి ట్రంప్ మునుపటికంటే బాగా ప్లాన్ చేసినట్టు అనిపిస్తోందన్నారు. ఆయన మనసులో స్పష్టమైన రోడ్‌మ్యాప్ ఉందని అభిప్రాయపడ్డారు.

# పవన్ కు దక్షిణాది బాధ్యతలు.. బీజేపీ భారీ స్కెచ్?

మొదటి పేజి తరువాయి

గతంలో కర్ణాటకలో ఆ పార్టీ సొంతంగా అధికారంలోకి వచ్చినా, అక్కడ లింగాయత్ నాయకుడు యడియూరప్ప ప్రభావమే ఎక్కువ అంటుంటారు. ఇప్పుడు ఆయన వయోభారంతో సతమతమవుతుండటంతో దక్షిణాదిలో బీజేపీ బలంగా ఉన్న రాష్ట్రం ఒక్కటీ లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దక్షిణాదిలో విస్తరించాలని బలంగా కోరుకుంటోంది. ఇందుకోసం తమ నమ్మకమైన మిత్రుడు పవన్ కల్యాణ్ ను వాడుకోవాలని చూస్తోందని ఢిల్లీ వర్గాల సమాచారం. ఏపీలో కూటమి ఏర్పడటానికి, తద్వారా కేంద్రంలో అధికారం నిలబడటానికి కీలకమైన పవన్ కు మరింత కీలక బాధ్యతలు అప్పగించాలని కేంద్ర పెద్దలు భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. తమ అజెండాను పవన్ కూడా ఆమోదించడంపై వారు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు చెబుతున్నారు. ఏపీలో అధికారంలోకి వచ్చిన నుంచి పవన్ సనాతన ధర్మ పరిరక్షణ అంటూ కంకణం కట్టుకున్నారు. దక్షిణాది ఆలయాల సందర్శనతోపాటు ఇటీవల వివాదంగా మారుతున్న హిందీ భాషా విధానంపైనా ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు సీఎం స్టాలిన్ వ్యతిరేకిస్తున్న హిందీని పవన్ వెనకేసుకురావడమే కాకుండా స్టాలిన్ తో నేరుగా ఢీకొనడానికి సై అనే సంకేతాలు పంపారు. హిందీ ప్రభావం, ఉత్తరాది నేతల పెద్దరికాన్ని వ్యతిరేకించి తమిళులు పవన్ ను వ్యతిరేకించకపోవచ్చని బీజేపీ పెద్దలు భావిస్తున్నారని అంటున్నారు. దక్షిణాదికి చెందిన పవన్ ఏపీలో అధికారంలోకి వచ్చాక తన సమర్థతను నిరూపించుకుంటున్నారు. పాలనలో పట్టు సంపాదించడమే కాకుండా, జనసేన పార్టీని ఓ ప్రణాళిక ప్రకారం విస్తరిస్తున్నారు. అదే సమయంలో తెలంగాణలోనూ తన ప్రభావం ఉందని చాటిచెప్పేలా అడుగులు వేస్తున్నారు. ఇటీవల జరిగిన జనసేన ఆవిర్భావ సభలో తెలంగాణ జనసేన పుట్టినిల్లు అంటూ ఆయన వ్యాఖ్యానించడం వ్యూహాత్మకమే అంటున్నారు. బీజేపీ పెద్దల సూచనలతో ఐదు దక్షిణాది రాష్ట్రాల్లో పవన్ ప్రభావం చాటేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సినీ అగ్ర కథానాయకుడిగా పవన్ కు మంచి స్టార్ ఇమేజ్ ఉంది. ఇప్పుడు పొలిటికల్ గా కూడా ఆయనకు మంచి ఆదరణే కనిపిస్తోంది. దీంతో తమ టార్గెట్ చేరుకోడానికి పవన్ అయితేనే బెటర్ అనే ఆలోచన బీజేపీలో మొదలైందని అంటున్నారు. దక్షిణాదిలో బీజేపీకి పెద్ద లీడర్లు ఉన్నా, వారు అంతా వారి సొంత రాష్ట్రాలకే పరిమితం అవుతున్నారు. పవనులా వారికి స్టార్ ఇమేజ్ లేకపోవడంతో 'ఆపరేషన్ సౌత్' కోసం పవన్ కు కీలక బాధ్యతలు అప్పగించాలని కమల దళం దాదాపు డిసైడ్ అయిందని చెబుతున్నారు.

## రేవంత్.. నువ్వు దాటిన రేఖలు బయట పెట్టాలా?: కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ?ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గాసిప్స్ బంద్ చేసి..గవర్నరెన్స్‌పై రేవంత్ దృష్టి పెట్టాలన్నారు. కుటుంబాలు మాకు లేవా? అని ప్రశ్నించారు. నాకు అడ్డమైన వారితో లింకులు పెట్టిన నాడు.. మా కుటుంబాలు బాధ పడలేదా?. ఢిల్లీలో రేవంత్ రెడ్డి దూకిన గోడలు, హైదరాబాద్‌లో దాటిన రేఖలు బయట పెట్టాలా? అంటూ ఆసక్తికర కామెంట్స్ చేశారు.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కేటీఆర్ చిట్‌చాట్‌లో మాట్లాడుతూ..'తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయి మాదిరి తయారైంది. రేవంత్ రెడ్డి అప్రూవర్‌గా మారి.. తన పాలన అట్టర్ ఫ్లాప్ అని తానే చెప్పాడు. 71వేల కోట్లు రెవెన్యూ తీసుకురాలేమని రేవంత్ ఒప్పుకున్నాడు. 2014లో రేవంత్ లాంటి మూర్ఖుడు సీఎం అయి ఉంటే.. తెలంగాణ వెనక్కి పోతుందన్న సమైఖ్యాంధ్రనేతల మాటలు నిజం అయ్యేవి. పిచ్చి పనులకు చేస్తున్నాడు కాబట్టే.. సీఎంను ప్రజలు తిడుతున్నారు.. దానికి ఎవరు ఏం చేస్తారు?.నిండు సభలో బట్టలు విప్పి కొడాతమని రేవంత్ బజారు భాష మాట్లాడారు. మెదటి ఏడాదిలో రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు కూడా రాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రేవంత్ ఒప్పుకున్నాడు. సంపద సృష్టించే జ్ఞానం, తెలివి రేవంత్ రెడ్డికి లేదు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చితే.. తెలంగాణ పెరుగుతుందా?. కేంద్రంతో సఖ్యతగా ఉండి.. నిధులు సాధిస్తానని ఎంత తెచ్చాడు. కేసీఆర్‌పై కోపంతో.. రైతులను గోస పెడుతున్నాడు. రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. సీఎం ఢిల్లీకి పంపే మూటల లెక్కలు చెప్తున్నాడు. మల్లికార్జునఖర్గే, రాహుల్, ప్రియాంకాగాంధీ, కేసీ వేణుగోపాల్‌కు డబ్బులు పంపే పనిలో రేవంత్ బిజీగా ఉన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఆందోళన అవుతుంటే.. రాహుల్ గాంధీ ఎందుకు స్పందించటం లేదు?.బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై రాజసింగ్ చేసిన కామెంట్స్‌ను ఎందుకు ఖండించటం లేదు. రాజాసింగ్‌ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా?. సోషల్ మీడియా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యవస్థ. అమెరికాలో ఉన్నవాడు కామెంట్ పెడితే.. ఎలా శిక్షిస్తారు? రేవంత్ చెప్పాలి. గాసిప్స్ బంద్ చేసి.. రేవంత్ రెడ్డి గవర్నరెన్స్ పై దృష్టి పెట్టాలి. కుటుంబాలు మాకు లేవా?. పిల్లలు మాకు లేరా? రేవంత్‌కే ఉన్నారా?. నాకు అడ్డమైన వారితో లింకులు పెట్టిన నాడు.. మా కుటుంబాలు బాధ పడలేదా?. ఢిల్లీలో రేవంత్ రెడ్డి దూకిన గోడలు, హైదరాబాద్‌లో దాటిన రేఖలు బయట పెట్టాలా?. రేవంత్ రెడ్డి ఎక్కడెక్కడ గోడలు దూకుతాడో మాకు తెలియదా?. సాగర్ సొసైటీలో ఎంత సమయం గడిపేవాడో కూడా తెలుసు. బీజేపీ నేతల బాగోతాలు కూడా నా దగ్గర ఉన్నాయి. పదేళ్లు అధికారంలో ఉన్న మాకు ఎవరు ఏంటో అన్నీ తెలుసు. సమయం వచ్చినప్పుడు అన్నీ బయటకు తీస్తాం' అంటూ ఆసక్తికర కామెంట్స్ చేశారు.

# రాయలసీమ రతనాల సీమగా మారడం ఖాయం

మొదటి పేజి తరువాయి



తీసుకుని ప్రణాళిక అమలు చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్టు సీఎం చంద్రబాబు వెల్లడించారు.ప్రజల సామాజిక ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో అంచనాలు రూపొందిస్తామని తెలిపారు. ప్రజలే ఆస్తిగా నియోజకవర్గాల ప్రోగ్రెసివ్ విజన్ రూపొందించామని చెప్పారు. ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించాల్సి ఉందని పేర్కొన్నారు. కుటుంబ జీవన ప్రమాణాలు పెరిగేలా ఆర్థిక స్వావలంబన దిశగా కృషి చేస్తున్నట్టు వివరించారు. చేపలు ఇవ్వడం కాదు... చేపలు పట్టేలా ప్రోత్సహించడమే తమ లక్ష్యం, తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రతి కుటుంబానికి నివాస స్థలం, ఇల్లు, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యమని అన్నారు. సురక్షిత నీరు, గ్యాస్ కనెక్షన్ ఇలా అన్ని సౌకర్యాలు అందడమే లక్ష్యం అని వివరించారు. రానున్న రోజుల్లో సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజి విద్యుదుత్పత్తి రంగాలు గేమ్ చేంజర్ లా మారతాయని స్పష్టం చేశారు. సంపద సృష్టికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, పరిశ్రమలు తీసుకురావడమే బాధ్యతగా ఎమ్మెల్యేలు పనిచేయాలని చంద్రబాబు సూచించారు. గత ప్రభుత్వం తరహాలో పరిశ్రమలను తరిమేయొద్దని అన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్ లో పెట్టగలిగామని, ఇలాంటి సమయంలో దూరదృష్టితో ఆలోచించి ప్రణాళికలు రూపొందించుకోవాలని పేర్కొన్నారు. 1990లోనే సమైక్యాంధ్ర ప్రదేశ్ కోసం విజన్ 2020 తీసుకొచ్చామని, చెప్పిన దానికంటే ఎక్కువ ప్రయోజనమే ఉమ్మడి రాష్ట్రానికి కలిగిందని వెల్లడించారు. ప్రధాని మోదీ వికసిత భారత్-2047ని అమలు చేస్తున్నారని, మనం స్వర్ణాంధ్ర విజన్-2047ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేలను భాగస్వాములుగా చేస్తూ నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్లకు రూపకల్పన చేస్తున్నట్టు వివరించారు. 2047 నాటికి ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారడమే లక్ష్యమని, తలసరి ఆదాయం రూ.55 లక్షలు సాధించేలా విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేశామని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు సాధించేలా లక్ష్యం నిర్దేశించుకున్నట్టు చంద్రబాబు వెల్లడించారు. రాయలసీమ రాళ్ల సీమగా మారిపోతుందనుకున్నారని, కానీ రాయలసీమ రతనాల సీమగా మారడం ఖాయమని అన్నారు. ఆర్థిక వ్యవస్థలో అనంతపురం ఐదోస్థానానికి వచ్చిందని వివరించారు.

## ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్.. ఉగాది కానుకగా.. సరికొత్త పథకం..

మొదటి పేజి తరువాయి

"ప్రభుత్వ కార్యక్రమాల్లో పూర్తిగా నిమగ్నమై ఉండటం వల్లే పార్టీపై పూర్తి దృష్టి పెట్టలేకపోయాను. ఎమ్మెల్యేలతో సమన్వయం సరిగ్గా చేయలేకపోయాను. అదే ఓటమికి ప్రధాన కారణం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను సమర్థంగా పరిష్కరించగలిగితే ఓటమి అనే అంశమే ఉండదని ఆయన అన్నారు. "రాజకీయ నాయకుడిగా ప్రజల కోసం పనిచేసే సమయంలో గతంలోని తప్పిదాలను అర్థం చేసుకుని, భవిష్యత్తులో మరింత మెరుగైన పాలన అందించేందుకు ప్రయత్నించాలి" అని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. రాబోయే ఉగాది నుంచి రాష్ట్రంలో 'పీ4' విధానం అమలు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. "ప్రతి నియోజకవర్గంలో ఈ విధానాన్ని అమలు చేస్తాం. పేదల కోసం ప్రత్యేకంగా జాబితా తయారు చేసి, వారికి మద్దతుగా పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తాం" అని వివరించారు. ఈ విధానం ద్వారా ప్రభుత్వ సేవలు మరింత సమర్థంగా ప్రజలకు చేరేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. "గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయివరకు ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ప్రజలకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పించేలా పథకాలను రూపొందించాం" అని చంద్రబాబు పేర్కొన్నారు.

పీ4 విధానం లక్ష్యాలు:

పేదలకు సకాలంలో సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు ప్రతి నియోజకవర్గంలో పారదర్శక పాలనకు ప్రాధాన్యం గ్రామస్థాయి నుంచి ప్రభుత్వ సేవలను వేగంగా ప్రజలకు అందించడం

ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మరింత మద్దతు

"ఈ విధానం ద్వారా సంక్షేమ కార్యక్రమాలను మరింత ప్రభావవంతంగా అమలు చేసి, రాష్ట్ర ప్రజలకు ప్రగతిశీల పాలనను అందించాలన్నదే మా ఉద్దేశం" అని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రాభివృద్ధికి "విజన్ 2029" ప్రణాళిక సిద్ధమైందని సీఎం చంద్రబాబు ప్రకటించారు. "ప్రతి స్థాయిలో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మున్సిపాలిటీ, మండలాల స్థాయిలో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాం. సచివాలయాన్ని యూనిట్‌గా తీసుకుని ఈ ప్రణాళికలను అమలు చేస్తాం" అని వివరించారు.

విజన్ 2029 ముఖ్యాంశాలు:

రాష్ట్ర స్థాయిలో సమగ్ర అభివృద్ధి ప్రణాళిక ప్రతి జిల్లాలో ప్రత్యేకంగా ఆర్థిక పరిస్థితుల సమీక్ష పరిశ్రమలు, ఐటీ రంగం, వ్యవసాయం, ఆరోగ్య, విద్యా రంగాలకు ప్రాధాన్యం ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పాలనలో పారదర్శకత "మేం ఏం చేస్తున్నామో ప్రజలకు వివరంగా తెలియజేస్తాం. 2029 నాటికి రాష్ట్రాన్ని అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా మార్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం" అని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. "ప్రజలకు ఏం చేశామో స్పష్టంగా చెప్పి, వారి నమ్మకంతోనే 2029 ఎన్నికల్లో పోటీకి దిగుతాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# కేటీఆర్ తో కలిసిన తీన్మార్ మల్లన్న ?

మొదటి పేజి తరువాయి

అనంతరం ఇద్దరూ సరదాగా మాట్లాడుకున్నారు. దీంతో ఈ సంఘటన హాట్ టాపిక్ అయింది. అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిట్ చాట్ లో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. సీఎం ఢిల్లీకి పంపే మూటల లెక్కలు చెప్తున్నాడని ఆగ్రహించారు. ఖర్గే, రాహుల్, ప్రియాంకగాంధీ, కేసీ వేణుగోపాల్ కు డబ్బులు పంపే పనిలో రేవంత్ బిజీగా ఉన్నారని ఆగ్రహించారు. బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై రాజసింగ్ చేసిన కామెంట్స్ ను ఎందుకు ఖండించటం లేదన్నారు. రాజాసింగ్ ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా? అంటూ నిలదీశారు. సోషల్ మీడియా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యవస్థ అన్నారు. అమెరికాలో ఉన్నవాడు కామెంట్ పెడితే.. ఎలా శిక్షిస్తారు? రేవంత్ చెప్పాలని నిలదీశారు. రేవంత్ రెడ్డి ఎక్కడెక్కడ గోడలు దూకుతాడో మాకు తెలవదా? అంటూ ఆగ్రహించారు. సాగర్ సొసైటీలో ఎంత సమయం గడిపేవాడో కూడా తెలుసు అన్నారు. ఇప్పటకీ సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ.. ఉదయ 5గంలకు మైహోం బూజాకు రేవంత్ రెడ్డి వెళ్తున్నాడని తెలిపారు. బీజేపీ నేతల బాగోతాలు కూడా నా దగ్గర ఉన్నాయని చెప్పారు. పదేళ్ళు అధికారంలోకి ఉన్న మాకు ఎవరు ఎంటో అన్నీ తెలుసు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఆందోళన అవుతుంటే.. రాహుల్ గాంధీ ఎందుకు స్పందించటం లేదని ఫైర్ అయ్యారు.

## వారిద్దరూ సేమ్ టూ సేమ్ - మహా సీఎంపై కాంగ్రెస్ కామెంట్స్

మొదటి పేజి తరువాయి

ఔరంగజేబు , ఫడ్నవీస్ .. ఇద్దరూ అధికారం కోసం మతాన్ని ఉపయోగించిన "క్రూరమైన పాలకులు" అని అన్నారు. "ఔరంగజేబు క్రూరమైన పరిపాలకుడు. అతడు తన సొంత తండ్రిని జైల్లో పెట్టాడు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఫడ్నవీస్ కూడా అటువంటి క్రూర స్వభావం గలవారే. మతాన్ని ఆధారంగా తీసుకొని ప్రజల్లోకి వెళ్లడానికి ప్రయత్నిస్తాడు. కాబట్టి వీరిద్దరి పాలన ఒకేలా ఉంది" అని హర్షవర్ధన్ తీవ్ర విమర్శలు చేశారు. మరోవైపు, ఫడ్నవీస్‌ను ఔరంగజేబుతో పోల్చడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకించింది. రాష్ట్ర రాజకీయ సంస్కృతికి కళంకం తెచ్చిందని .. కాంగ్రెస్ మరింత దిగజారిపోయిందని మహారాష్ట్ర బీజేపీ చీఫ్ చంద్రశేఖర్ బవాంకులే దుయ్యబట్టారు. ఔరంగజేబుతో ఫడ్నవీస్ ని పోల్చడం ఆ పార్టీకి ఉన్న బాధ్యతారాహిత్యాన్ని, పిల్ల చేష్టలను తెలియజేస్తున్నాయని అన్నారు. దీనివల్ల ప్రజల్లో పార్టీకి ఉన్న కాస్త మద్దతు కూడా పోతుందని పేర్కొన్నారు.

ఎస్పీ ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు

మహారాష్ట్రలో ఔరంగజేబుపై ఇప్పటికే వివాదం కొనసాగుతుండగా.. ఈ తరహాలోనే మరోటి తెరపైకి వచ్చింది. అయితే, ఛత్రపతి శివాజీ కుమారుడు శంభాజీ జీవిత కథతో రూపొందిన 'ఛావా' చిత్రం ఇటీవలే విడుదలైంది. అయితే, ఆ తర్వాత.. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబును కీర్తిస్తూ మహారాష్ట్రకు చెందిన సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే అబు అసీమ్ నజ్మీ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. అసీమ్ నజ్మీ వ్యాఖ్యలపై అధికార కూటమి తీవ్రస్థాయిలో మండిపడింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఆయనపై చర్యలకు పట్టుబట్టింది. ఈ క్రమంలో బడ్జెట్ సమావేశాలు ముగిసే (మార్చి 26) వరకు ఆయనపై సస్పెన్షన్ విధిస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. వివాదం పెద్దది కావడంతో.. తన మాటలను వక్రీకరించారని పేర్కొంటూ నజ్మీ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారు. అయితే, అతనిపై అప్పటికే పోలీసు కేసులు నమోదు కావడంతో జరగాల్సిన నష్టం జరిగింది. దీంతే, ఆయన ముంబై కోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందాల్సి వచ్చింది.

# బీఆర్ఎస్ నుంచి తిరిగి టీఆర్ఎస్ గా..

మొదటి పేజి తరువాయి



ముఖ్యనేతలతో జరిగిన సమావేశంలో తన అభిప్రాయాన్ని కూడా వెల్లడించినట్లు తెలిసింది. నేతల డిమాండ్ కూడా అదే కావడంతో దీనికి ఇక తిరుగుండదని భావిస్తున్నారు. ఇరవై ఐదో ఏట అడుగు...2001 ఏప్రిల్ 27వ తేదీన తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడింది. అంటే ఈ ఏడాది ఏప్రిల్ 27వ తేదీ నాటికి ఇరవై ఐదో ఏట అడుగుపెడుతుంది. ఈ ఇరవై ఐదేళ్ల కాలంలో ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొంది. 2001 నుంచి 2014 వరకూ అనేక ఎన్నికల్లో వివిధ పార్టీలతో పొత్తు పెట్టుకుని చట్ట సభల్లో చోటు దక్కించుకున్న నాటి టీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీగా ఆవిర్భవించినప్పటికీ రాజకీయ పోరాటంతోనే సాధ్యమని కేసీఆర్ బలంగా నమ్మారు. రాజకీయ పోరాటాలతో పాటు లాబీయింగ్ అవసరమని భావించి ఎప్పటికప్పుడు రాజీనామాలు చేస్తూ ఉప ఎన్నికల్లో తిరిగి విజయం సాధిస్తూ తెలంగాణ సెంటిమెంట్ ను ప్రజల్లో బలంగా నింపగలిగారు. అలా దాదాపు పదమూడేళ్ల పోరాటంలో కేసీఆర్ రక్తం చిందించకుండా రాష్ట్రాన్నిసాధించగలిగారు.సెంటిమెంట్ ను...ఇదే సమయంలో తెలంగాణ జేఏసీని ఏర్పాటు చేసి ఉద్యమ కార్యాచరణను రూపొందించడమే కాకుండా అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేయడంలో కూడా కేసీఆర్ సక్సెస్ అయ్యారు. తెలంగాణలో అందరి నోట ఏకైక నినాదం ప్రత్యేక రాష్ట్రం. ఈ నినాదాన్ని అందుకుని కేసీఆర్ ఆమరణదీక్ష చేయడంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దిగి వచ్చింది. ఇలా టీఆర్ఎస్ ఉద్యమ పార్టీగా వచ్చినా తర్వాత జనం గుండెల్లో గూడుకట్టుకున్న సెంటిమెంట్ తో 2014, 2018 ఎన్నికల్లో వరసగా రెండుసార్లు అధికారంలోకి రాగలిగింది. అయితే రెండు సార్లు అధికారంలోకి రావడంతో కేసీఆర్ ఫోకస్ జాతీయ రాజకీయాలపై పడింది. ఆయన ఢిల్లీని శాసించాలనుకున్నారు. 2023 ఎన్నికలకు ముందు...అదే రాష్ట్రంలో పార్టీ పాలిట శాపంగా మారిందంటారు. 2023 ఎన్నికలకు ముందు అంటే 2022 డిసెంబరు 9న తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మారుస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో గెలవాలని, మహారాష్ట్ర,ఒడిశా, ఏపీలలో సీట్లు సాధించాలనుకున్న గులాబీ బాస్ కు 2023 ఎన్నికల్లో ప్రజలు ఝలక్ ఇచ్చారు. దీంతో నేతలు కూడా ఎక్కువ మంది టీఆర్ఎస్ ను ఇంటి పార్టీగా భావించారని, బీఆర్ఎస్ వల్లనే ఓటమి చెందామని పలువురు నేతలు బహిరంగంగానే వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది ఏప్రిల్ 27వ తేదీన వరంగల్ లో జరిగే బహిరంగ సభలో తిరిగి బీఆర్ఎస్ ను టీఆర్ఎస్ గా మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.

# వైసీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో రూ. 250 కోట్ల అవినీతి: పవన్ కల్యాణ్

మొత్తం రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు ఇచ్చిన నివేదికల ద్వారా వెల్లడైందని పవన్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు 564 మండలాల్లో ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించిందని తెలిపారు. ఈ పరిశీలనలో అనేక అవకతవకలు బయటపడ్డాయని, ఉపాధి హామీ కింద ఖర్చు చేసిన నిధులపై అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లు గుర్తించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పథకం ద్వారా వచ్చిన నిధులు లబ్ధిదారులకు చేరకుండా కొందరు మధ్యవర్తుల చేతుల్లోకి వెళ్లాయని డిప్యూటీ సీఎం ఆరోపించారు. ఇప్పటికే మొదలైన ఆడిట్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి ఈ నెలాఖరులోగా మిగిలిన మండలాల్లో కూడా పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉపాధి హామీ పనులను సమీక్షించి, అవినీతికి కారణమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఇక ఉపాధి హామీ కూలీలకు వేతనాల పెంపు అంశం అనేది కేంద్రం పరిధిలో ఉంటుందని పవన్ వెల్లడించారు.

## మోదీకి చంద్రబాబు స్పెషల్ రిక్వెస్ట్ - ఆమోదిస్తే, గేమ్ ఛేంజర్..!!

మొదటి పేజి తరువాయి

ఆ రాత్రి అక్కడ బస చేస్తారు. 18వ తేదీ ఉదయం ప్రధానితో భేటీ కానున్నారు. ఆర్థిక సంవత్సరం ముగింపు వేళ ఆర్థికంగా శాఖల వారీగా ఏపీకి దక్కే ప్రయోజనాల పైన చంద్రబాబు కసరత్తు చేసారు. కొత్త ప్రతిపాదనలతో ఢిల్లీకి వెళ్తున్నారు. ఇదే సమయంలో ప్రధానితో భేటీ వేళ అమరావతి పైన కీలక చర్చ జరగనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజధాని అమరావతి పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. కేంద్రం సైతం అమరావతి కి ఆర్థి కంగా తోడ్పాటు అందిస్తోంది. ప్రపంచ బ్యాంకు నుంచి రూ 13 వేల కోట్ల రుణం మంజూరు కాగా, కేంద్రం రూ 1500 గ్రాంట్ గా ఆమోదించింది.

రాజధాని పనులు

అమరావతిలో తిరిగి పనులు ప్రారంభానికి ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. ఇదే సమయంలో అమరావతికి ప్రధాని మోదీని ఈ పర్యటన లో చంద్రబాబు ఆహ్వానించనున్నారు. అమరావతి రాజ ధానికి 2015 అక్టోబర్ 21న ప్రధాని మోదీ శంకుస్థాపన చేసారు. ఆ తరువాత అమరావతి వేదికగా కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత మూడు రాజధా నుల అంశం తెర మీదకు తీసుకు రావటంతో అమరావతి పూర్తిగా నిలిచిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి పనుల కోసం ముందుగా ఆర్థిక వనరుల సమీకరణ పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. ప్రపంచ బ్యాంకు - ఏడీబీ నుంచి రూ 13 వేల కోట్ల మేర రుణం అమరావతికి మంజూరు అయింది. అదే విధంగా ఇతర ఆర్థిక సంస్థల నుంచి రుణాలు సేకరిస్తున్నారు. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న పనుల ప్రారంభానికి టెండర్లు ఆహ్వానించారు.

అమరావతికి ప్రధాని

ప్రధానిని ఆహ్వానించటం ద్వారా అమరావతి పనులు తిరిగి ప్రారంభ వేడుకను గణంగా నిర్వహించేందుకు సిద్దం అవుతున్నారు. ఏప్రిల్ లో ఈ మేరకు వేడుకలా నిర్వహణ కోసం ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ప్రధాని షెడ్యూల్ మేరకు ముహూర్త తేదీ ఖరారు చేయాల్సి ఉంది. ఇప్పటికే రాజధాని అమరావతి లో రూ రూ.64,721 కోట్ల ఖర్చుతో పనులు చేపడుతున్నారు. అమరావతి నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకుతో పాటుగా హడ్కో రూ 11 వేల రుణం ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది. తాజాగా రాజధాని పనులకు రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు ఖరారు చేసింది. 2028 నాటికి లక్ష్యంగా ప్రధాన నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం కార్యాచరణ సిద్దం చేసింది. ఇక, ప్రధాని రావటం ద్వారా అమరావతి వైపు దేశం మొత్తం ఇటు చూస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రధాని పర్యటన పైన చంద్రబాబు సమావేశంలో ఖరారు అయ్యే అవకాశం కనిపిస్తోంది.

# తెలంగాణ బడ్జెట్ సమావేశాలు సభలో ఐదు కీలకబిల్లుల ఆమోదం!

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నాలుగో రోజు కొనసాగుతున్నాయి . నేడు తెలంగాణ అసెంబ్లీలో ఐదు కీలక బిల్లు లను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే ఐదు ముఖ్యమైన బిల్లులను ప్రవేశపెట్టడానికి ముందు అసెంబ్లీ సమావేశాల నుండి ఎంఐఎం సభ్యులు వాకౌట్ చేశారు.స్పీకర్ సభ నడుపుతున్న తీరును నిరసిస్తూ వాకౌట్ చేస్తున్నట్టు ప్రకటించారు. అసెంబ్లీని అసెంబ్లీ మాదిరిగా నడపాలని ఎంఐఎం సభ్యులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

నేడు సభలో కీలక బిల్లులు

ఎంఐఎం సభ్యుల వాకౌట్ అనంతరం అసెంబ్లీ సమావేశాలలో నేడు కీలక బిల్లులను ప్రవేశపెట్టారు.తెలంగాణ %ూజ% హేతుబద్దీకరణ బిల్లు 2025, తెలంగాణవెనుకబడిన తరగతుల, %ూజ, ూ% విద్యా సంస్థల్లో సీట్లు, రాష్ట్ర సర్వీసుల్లో నియమకాలు, పదవుల రిజర్వేషన్ బిల్లు 2025, తెలంగాణ ధార్మిక హిందూ, మత సంస్థల ధర్మాదాయాల సవరణ బిల్లు 2025 ను ప్రభుత్వం శాసనసభలో ప్రవేశ పెట్టింది.

బిల్లులు ప్రవేశపెట్టిన మంత్రులు

%ూజ% హేతుబద్దీకరణ బిల్లును ముఖ్యమంత్రి తరపున ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ్జనరసింహ, %దీజ% బిల్లును %దీజ% సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశ పెట్టారు.స్థానిక సంస్థల్లో, విద్యా ఉపాధి కల్పనలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఈ బిల్లు ప్రతిపాదించింది. ధార్మిక హిందూ, మత సంస్థల ధర్మాదాయాల సవరణ బిల్లును దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శాసన సభలో ప్రవేశపెట్టారు.

శాసనసభలో బిల్లులు ఆమోదం

ఈ బిల్లులను శాసనసభ ఈ రోజే చర్చకు చేపట్టింది.ఆ తర్వాత ఈ బిల్లులపై పలువురు శాసనసభ్యులు మాట్లాడారు. అనంతరం ఈ బిల్లులు ఆమోదం పొందినట్టు స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రకటించారు. కాగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సవరణ బిల్లును ముఖ్యమంత్రి తరపున ఆరోగ్యమంత్రి దామోదర రాజనరసింహ శాసనసభలో ప్రవేశపెట్టారు.

పొట్టి శ్రీరాములు పేరు మార్పుపై సీఎం క్లారిటీ

ఈ సందర్భంగా బిల్లు ఉద్దేశ్యాలను వివరిస్తూ, తెలంగాణా వైతాళికుడు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు సురవరం ప్రతాపరెడ్డి పేరును ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు. అయితే పొట్టి శ్రీరాములు పేరును మార్చటంపై ప్రస్తుతం రగడ కొనసాగుతుంది. గత శాసన సభలోనే పొట్టి శ్రీరాములు పేరు మార్చి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టే బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీనిపైన సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు.

# అందుకే తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగించాం!

మొదటి పేజి తరువాయి



సురవరం ప్రతాప్ రెడ్డి పేరును పెడుతున్నట్లు చెప్పారు. సురవరం ప్రతాప్ రెడ్డి తెలంగాణ సమాజానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడారని, గోల్కొండ పత్రికను నడిపారని గుర్తు చేసుకున్నారు. పొట్టి శ్రీరాములు పేరును మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని, కేవలం పరిపాలనా సౌలభ్యం కోసమేనని తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి రోశయ్య, ఆర్యవైశ్య సమాజం పట్ల ప్రభుత్వానికి అపారమైన గౌరవం, నమ్మకం, విశ్వాసం ఉందని తెలిపారు. కులం, మతం పేరుతో రాజకీయ ప్రయోజనాల కోసం చూడవద్దని కోరారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి లేఖ రాస్తామన్నారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను గుర్తు చేసుకుందామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి కిషన్ రెడ్డి, బండి సంజయ్ అనుమతులు తీసుకుని రావాలని విజ్ఞప్తి చేశారు. బల్కంపేటలోని నేచర్ క్యూర్ ఆసుపత్రికి కొణిజేటి రోశయ్య పేరు పెడతామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆయన సుదీర్ఘ అనుభవం గల నేత అన్నారు. గవర్నర్‌గా, ముఖ్యమంత్రిగా, సుదీర్ఘ కాలం ఆర్థికమంత్రిగా సేవలు అందించారని గుర్తు చేశారు. నేచర్ క్యూర్ ఆసుపత్రికి సమీపంలో రోశయ్య విగ్రహాన్ని నెలకొల్పి అధికారికంగా జయంతి, వర్ధంతిలను నిర్వహిస్తామని తెలిపారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 17. సింగరేణి వ్యాప్తంగా 3వ. కేటగిరి కోల్ కాంప్లింగ్ మజ్దూరీర్ కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న 103 మంది సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు 2024 ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన వేతనాలు చెల్లించకపోవడం పై రామగుండం నియోజకవర్గ నాయకులు బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డితో కలిసి, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సింగరేణి యాజమాన్యం టెండర్ ద్వారా పొందిన ప్రభుత్వరంగ సంస్థ ఈపీటీఆర్ కంపెనీ నుండి సబ్ కాంట్రాక్టు పొందిన కేసీఎస్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు సంవత్సర కాలంగా వేతనాలు చెల్లించకపోవడం పట్ల కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈపీటీఆర్ కంపెనీ అధికారులను పలు మార్లు సంప్రదించినా, స్పందించక పోవడంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రిన్సిపల్ ఆఫ్ ఎంప్లాయర్‌గా వ్యవహరిస్తున్న సింగరేణి అధికారులు కార్మికుల వేతనాలకు సంబంధించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులకు రూ.15వేల నుంచి రూ.21వేలు వేతనం రావాల్సి ఉండగా కేవలం రూ.3వేలు మాత్రమే చెల్లించారని, మిగిలిన వేతనాన్ని ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. కార్మికుల కష్టాలను అర్థం చేసుకుని తగిన చర్యలు తీసుకుని వెంటనే వేతనాలు చెల్లించేందుకు ఈపీటీఆర్ కంపెనీ, కేసీఎస్ కంపెనీ, సింగరేణి అధికారులు పై ఒత్తిడి తీసుకురావాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రిని వారు కోరారు..ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్,కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోజు విధులను బహిష్కరించి నిరసన ప్రభుత్వ మరియు ప్రైవేట్ వైద్యశాలల్లోని ఆరోగ్యశ్రీ సిబ్బంది



బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ) : ఏ.పి.ఆరోగ్య మిత్ర కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ వారి ఆధ్వర్యంలో బాపట్ల జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ వైద్యశాలల్లోని ఆరోగ్యశ్రీ సిబ్బంది ఈ రోజు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తపరచడం జరిగింది.ఈ సందర్భంగా వారు సోమవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్యసేవ ఫీల్డ్ సిబ్బందికి కేడర్ ఇస్తూ, ప్రభుత్వ కాంట్రాక్ట్ పద్ధతిలోకి మారుస్తూ మినిమమ్ టైమ్ స్కేల్ ఇవ్వాల్సిందిగా కోరుచున్నాము అని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి కి స్పందన కార్యక్రమం లో వినతి పత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా బడుగు రాజు మాట్లాడుతూగత 17 సంవత్సరములుగా డా?ఎన్.టి.ఆర్.వైద్య సేవా పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ లెవల్ సిబ్బందికి మినిమమ్ స్కేల్, కేడర్, ఉద్యోగ భద్రత అమలుకాలేదు. ఈ విషయమై అధికారులను చాలాసార్లు కలిసాము. కాని ఇప్పటివరకు ఏమి జరగలేదు. అందువలన ఈ నెల మార్చి 10, 17, 24 తేదీలలో శాంతియుత నిరసన తెలియజేయాలని కార్యాచరణ రూపొందించుకున్నాము. ఈ నెల 10వ తేదీన చేయవలసిన కార్యక్రమాన్ని ట్రస్టు సి.ఇ.ఓ పిలుపుమేరకు వాయిదా వేసి ది.12-03-2025న చర్చలో పాల్గొన్నాము. సి.ఇ.ఓ త్వరలో మీ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పినారు. కాని సి.ఇ.ఓ మా సమస్యలపై ఎటువంటి నిర్ణయము తెలుపని కారణంగా ది.17-03-2025న శాంతియుత నిరసన తెలియజేస్తూ విధులనుండి బహిష్కరిస్తున్నాము అని అన్నారు.నాగిరెడ్డి మాట్లాడుతూ తమ ప్రధాన అజెండా ను తెలియజేశారు అవి 1.ఎన్.టి.ఆర్. వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ సిబ్బంది యొక్క 17 సంవత్సరాల సర్వీసుని పరిగణలోకి తీసుకొని ఫీల్డ్ సిబ్బంది అందరినీ ప్రభుత్వ పరిధిలో ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తిస్తూ, వైద్య మిత్రాలకు డి.పి.ఓ.కేడర్, ఆఫీస్ అసోసియేట్ మరియు టీమ్ లీడర్స్ సమాన అర్హతకలిగిన కేడర్, జిల్లా మేనేజర్లకు డి.వై.ఇ.ఓ. కేడర్ అమలు చేసి కనీత వేతనం ఇవ్వాలి.2. డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్యసేవ ఉద్యోగి చనిపోయిన కుటుంబాలకు 15 లక్షలు ఎక్స్ గ్రేషియో. రిటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షలు, ప్రభుత్వ ఉద్యోగాలలో వెయిటేజ్ కల్పించాలి.3. డాక్టర్ ఎన్.టి.ఆర్. సిబ్బందికి అంతర్గత ప్రమోషన్లు కల్పించాలని కోరుచున్నామని వినతి పత్రంలో పేర్కొన్నారు.

## జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు



( జనం రిపోర్టర్ ) : రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 17 నుండి 10వ తరగతి పరీక్షాలు ప్రారంభమైయ్యాయి.ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ అధికారులు సోమవారం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరగడానికి పరీక్షా కేంద్రాలలోకి ప్రవేశించే వారిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపడం జరుగుతుంది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, విధులు నిర్వహించే ఇన్విజిలేటర్లు, సహాయ సిబ్బందిని మినహా ఎవ్వరిని పరీక్షా కేంద్రాలలోకి అనుమతించడంలేదు. వారి గుర్తింపు కార్డు, హాల్ టికెట్ లను పరిశీలించిన తరువాతే అనుమతించడం జరుగుతుంది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ కేంద్రాల సమీపంలో ఎవరూ గుంపులుగా గుమికూడకుండా చర్యలు తీసుకుంటున్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో పరీక్ష ముగిసేంతవరకు జిరాక్స్/ప్రింటింగ్/ఇంటర్నెట్ సెంటర్లు మూసివేసే విధంగా నిర్వాహకులకు ఆదేశాలు జారీ చెయ్యడం జరిగింది. కేంద్రాల వద్ద పోలీస్ అధికారులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించిస్తున్నారు. పరీక్ష ముగిసాక ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యడానికి పటిష్ట ఎస్కార్ట్ ఏర్పాటు చేశారు. పరీక్షలు సజావుగా, సాఫీగా జరగడానికి జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి జిల్లా పోలీస్ శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగింది.



## ప్రజా సమస్యలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం లో దిష్టిబొమ్మల నాటకం కొనసాగుతుంది బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ



చొప్పదండ ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం బి ఆర్ ఎస్ పార్టీ రెండు చేతులు కలిపి ప్రజలను మోసం చేస్తున్నారాని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,శాసన సభ్యుడు జగదీశ్వర రెడ్డి దిష్టి బొమ్మలను కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేయడం ఇటు బి ఆర్ ఎస్ పార్టీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం దిష్టి బొమ్మలను దగ్ధం చేయడం తప్ప ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలో ఒకటైన రైతు రుణమాఫీ పూర్తి చేయకపోవడం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయకపోవడం వితంతుల ఆసరా పెన్షన్లను మంజూరు చేయకపోవడం లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇరు పార్టీలు చేసే నాటకాలు ప్రజలు గమనిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో ప్రజల బుద్ధి చెప్తారని ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.

## సమస్యలు పరిష్కరించాలని నందిమల్ల గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా



అమరచింత/ వనపర్తి జిల్లా ప్రతినిధి/ ( జనం రిపోర్టర్ ) : అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని గ్రామంలో తాగునీరు ఇవ్వాలనిపీజేపీ క్యాంప్ నుంచి నందిమళ్ళ మీదుగా చంద్రగట్టు స్టేజి వరకు బి టి రోడ్ నిర్మించాలని సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో నందిమల్ల గ్రామపంచాయతీ ముందు గ్రామ ప్రజలకు కలిసి ధర్నా చేపట్టారు.వనపర్తి జిల్లా అమరచింత నందిమల్ల గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ నాయకులు ఆర్ ఎన్ రమేష్,కురుమూర్తి, అజయ్, రవి మాట్లాడుతూ నందిమల్ల గ్రామపంచాయతీలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నందిమల్ల గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు 750 మంజూరు చేసినప్పటికీ నేటికీ ఏ ఒక్కరికి కూడా ప్రొసీడింగ్ ఇచ్చి నిర్మాణం చేసుకోమని చెప్పినటువంటి పరిస్థితి లేదని, అదే విధంగా పక్కనే జూరాల ప్రాజెక్టు ఉన్న తాగడానికి మంచి నీళ్లు రావడంలేదని ఊరంతా దుర్భర పరిస్థితి కనబడుతుందని అన్నారు. వెంటనే తాగునీరు ఇవ్వాలని ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సెక్రటరీని గ్రామ ప్రజలు నిలదీయడం జరిగింది. నందిమల్లకు మంజూరైనటువంటి మూడు బోర్లను గ్రామ అధికార పార్టీ నాయకులు వెనక్కి పంపడం అనేటువంటిది నందిమల్ల గ్రామ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అయితుందని ఎదవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నేటికీ అమలు పరచలేదని అన్నార అర్హులైన లబ్ధిదారులకి ఇందిరమ్మ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని రేషన్ కార్డులు ఇవ్వాలని పెన్షన్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు కుర్మన్న, ఆంజనేయులు, నారాయణ, ముకుందా, మైబు, ముని అప్ప, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ బీమా కార్యకర్తలకు ధీమా వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్‌మెతుకు ఆనంద్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ మండల పరిధిలోని పులుమద్ది గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నల్ల యాదయ్యఇటీవల మరణించారు వారికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో ఈరోజు వారి గ్రామానికి వెళ్లిబి ఆర్ఎస్ పార్టీ నుండి మంజురైన రూ.2 లక్షల భీమా చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేసిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ... సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ బీమా సౌకర్యం కల్పించి వారి కుటుంబాలకు భరోసానిస్తున్నది.తెలంగాణ రాష్ట్రంలో త్వరలో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలవుతుంది కాబట్టి... ప్రతి ఒక్కరూ వీలైనంత ఎక్కువ మందికి సభ్యత్వం చేయించే ప్రయత్నం చేయాలి. పార్టీ సభ్యత్వ నమోదు చేయించుకుంటే దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగి ఆ వ్యక్తి మరణించినట్లయితే%=ం%.2,00,000/- భీమా పొందే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రజలు మరొకసారి కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోయే పరిస్థితిలో లేరు. కాంగ్రెస్ పార్టీ నాయకుల పరిస్థితి చాలా దారుణంగా తయారయింది... ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మీద గ్రామాల్లో ప్రజలు నిలదీస్తుంటే సమాధానం చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారు. ముఖ్యమంత్రితో సహా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉదయం లేస్తే కేసీఆర్ గారిని విమర్శించడం, ప్రతిపక్ష నాయకుల మీద కక్ష సాధింపు చర్యలు చేపట్టడం తప్ప..... ప్రజలకు సేవ చేయడం మీద ద్రుష్టి పెట్టేలా లేరు.కెసిఆర్ మాత్రం అధికారం ఉన్నా లేకున్నా ప్రతిక్షణం ప్రజల కోసం మాత్రమే ఆలోచిస్తారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నారెగూడెం మహిపాల్ రెడ్డి,వికారాబాద్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, రామస్వామి, మండల కార్యనిర్వాహక అధ్యక్షులు పడిగల్ల అశోక్, పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు సుభాన్ రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీశివకుమార్, పట్టణ జనరల్ సెక్రటరీ గాండ్ల మల్లికార్జున్, మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు గయాజ్, మాజీ సర్పంచులు మాధవ రెడ్డి, అంజయ్య, మండల బిసి సెల్ విభాగం అధ్యక్షులు మల్లేష్ యాదవ్, మండల యువజన విభాగం అధ్యక్షులుఉపేందర్ రెడ్డ, మండల సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్, పట్టణ సోషల్ మీడియా అధ్యక్షులు మల్లేష్, మండల యువజన విభాగం జనరల్ సెక్రటరీ ఎర్రవల్లి శ్రీధర్ రెడ్డి, సోషల్ మీడియా జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్, పులుమద్ది గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటయ్య,సీనియర్ నాయకులు దేవదాసు, . మల్లేశంలి, నాయకులు భాస్కర్, మహిపాల్ రెడ్డి, రమణ, ప్రభాకర్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, పెద్ది అంజయ్య, బాబు నాయక్, రవి, సురేష్ యాదవ్, లింగం, సోను రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## రుక్మాపూర్ జెడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో వీడ్కోలు సమావేశం



చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : చొప్పదండి మండలం జెడ్ పి హెచ్ ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు పదవ తరగతి విద్యార్థులకు మార్చి 21 నుండి ఎస్ఎస్సి బోర్డ్ ఎగ్జామినేషన్స్ ఉన్నందువలన పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఇటీ సందర్భంగా విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ఉపాధ్యాయులు అనేక విషయములు తెలియజేసినారు పరీక్షలు రాసే విధానాన్ని భయాందోళన లేకుండా ధైర్యంగా పరీక్ష రాయడానికి తీసుకోవలసిన మెలుకువలు తెలియజేశారు.అనంతరం పరీక్ష ప్యాడ్ లను విద్యార్థులకు అందజేశారు విద్యార్థులు ఆనందంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని నృత్యాలు చేశారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూరి శ్రీధర్ గట్టు శ్రీవాణి మాధవరావు శారద సంఘనభట్ల సురేందర్ సముద్రాల అంజయ్య సుంకే ఉమాదేవి బండపల్లి మల్లికార్జున్ సిఆర్పిలు సురేందర్ రమేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గోదావరి తల్లి కన్నీటి గోస' మహా పాదయాత్ర.... పాదయాత్ర కు రూపకల్పన చేసిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 17. వృధాగా సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను ఒడిసి పట్టి తెలంగాణ బీళ్లకు మళ్లించిన అపర భగీరథుడు కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కడితే కడుపు మంటతో మేడిగడ్డ పేరుతో కాళేశ్వరాన్ని ఎండబెట్టి, గోదావరి కన్నీటి గోసకు కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గాలను ఎండగట్టేందుకోసం చేపట్టిన 'గోదావరి తల్లి కన్నీటి గోస' మహాపాదయాత్ర.పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని గోదావరి తీరం నుంచి ప్రారంభం అయింది. గోదావరి తల్లి కన్నీటి గోసను వివరిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టు విశిష్టత, కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ ఈ నెల 22వరకు ఉద్యమాల పురిటి గడ్డ గోదావరిఖని నుంచి ఎర్రవెల్లికి 180కిలో మీటర్ల మహా పాదయాత్ర కొనసాగనుందని ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కో-ఆర్డినేటర్ బొడ్డు రవీందర్‌ల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చే చేయగా, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధుకర్, నడిపల్లి దివాకర్ రావులు ప్రసంగించి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ..రామగుండంలో అగ్గి రాచుకుంటుందని, ఈ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా సాగుతుందన్నారు.ఈ మహా పాదయాత్ర అన్నదాతల కష్టాలను, కన్నీళ్లను ప్రజలకు వివరించుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎండిన గోదావరితో రైతన్నల కన్నీళ్లు, కష్టాలను చూసి చలించిపోయిన కేసీఆర్, కాళేశ్వరం ప్రాజెక్టులో కన్నీళ్లను తుడిస్తే.. అలవి కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్‌పై అక్కసుతో కాళేశ్వరం కూలిందని నెపం మోపి నీటిని దిగువకు వదిలి తెలంగాణను ఎండబెట్టిందని విమర్శించారు.కాళేశ్వరం అంటే ఏదో ఒక చిన్న ఆనకట్ట కాదని, కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మూడు బరాజ్‌లు, 15రిజర్వాయర్లు, 19సబ్ స్టేషన్లు, 21పంపు హౌస్లు, 200 కిలో మీటర్ల సొరంగాలు, 1530కిలో మీటర్ల గ్రావిటీ కెనాళ్లు, 98కిలో మీటర్ల ప్రెజర్ మెంట్స్??, 141టీఎంసీల కెపాసిటీ ఉన్న 530మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం, 240టీఎంసీల ఉపయోగంతో కాళేశ్వరం ప్రాజెక్టును గొప్పగా నిర్మించారని అన్నారు. కాళేశ్వరం ఎండబెట్టడం వల్లే తెలంగాణలో రైతన్నల పంట పొలాలు ఎండుతున్నాయని ప్రజలకు వివరించే విధంగా ఈ 180కిలో మీటర్ల యాత్ర సాగుతుందన్నారు.పాదయాత్ర కు రూపకల్పన చేసిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, తెలంగాణ ఉద్యమకారుడు బొడ్డు రవీందర్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మూల విజయ రెడ్డి, కౌశిక్ హరి, రఘువీర్ సింగ్, ఉప్పు రాజ్ కుమార్ లతోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ..







పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం నిడుబ్రోలు ఆర్కే ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలలో టీ.బీ. పేషెంట్స్ కు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రెసిడెంట్ చింతల రత్నకుమారి మాట్లాడుతూ అవసరత లోఉన్న వారిని ఆదుకోటమే మా ఫౌండేషన్ యొక్క ముఖ్య ఉద్దేశమనీ పేర్కొన్నారు. భవిష్యత్తులో మరికొన్ని సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించినట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ చింతల రత్నకుమారి, తుమ్మల ప్రశాంత రాజు, సిహెచ్.దివాకర్, డి. స్టీవెన్, చెక్కా శ్రీనివాసరావు, దొక్కుమళ్ళ రాంబాబు, ఐయినవోలు శేఖర్ , నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్. పఠాన్ ఫిరోజ్ ఖాన్, డాక్టర్. షేక్. చాందిని, కె.మురళి, వి. ప్రసాద్ రావు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు..

## ప్రశాంత వాతావరణంలో పదో తరగతి పరీక్షల ప్రారంభం

## మండలంలో 1082 మంది విద్యార్థులకు గాను 9 మంది గైర్హాజరు

రేపల్లె , ( జనం రిపోర్టర్ ) : 10వ తరగతి పరీక్షలు రాసినందుకు పట్టణంలో ఐదు రూరల్ మండలంలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ రత్న శేఖర్ తెలియజేశారు సోమవారం ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఉదయం తొమ్మిది గంటలకి విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. మండలంలో 1082 బంధు విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా తొమ్మిది మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలియజేశారుపట్టణంలోని మున్సిపల్ హైస్కూల్లో 148 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 148 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలియజేశారు గవర్నమెంట్ ఉన్నత పాఠశాలలో 134 మంది విద్యార్థులకు హాజరు కావలసి ఉండగా 132 మంది విద్యార్థులు హాజరయ్యారు అన్నారు త్రిబుల్ ఎస్ పాఠశాలలో 111 మంది విద్యార్థులకు గాను 110 మంది విద్యార్థులు మౌంట్ ఫోర్ట్ పాఠశాలలో 200 మంది విద్యార్థులకు గాను 197 మంది జాబ్స్ హైస్కూల్లో 200 మందికి గాను 199మంది కేటేరు ఉన్నత పాఠశాలలో 111 మంది విద్యార్థులకు గాను 110 మంది నల్లూరిపాలెం ఉన్నత పాఠశాలలో 178 మందికి గాను 177 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఆయన తెలియజేశారు మండలంలో 9 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు హాజరు కాలేదని ఆయన తెలియజేశారు

## ఢిల్లీకి తరలిన ఎల్ఐసి ఏజెంట్లు

## భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమైక్య రామగుండం శాఖ...



ఐఆర్డిఏ కేంద్ర ప్రభుత్వం భారతీయ జీవిత బీమా అవలంబిస్తున్న మొండి వైఖరికి నిరసనగా ధర్నా....

రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 17. ఢిల్లీకి తరలిన ఎల్ఐసి ఏజెంట్లు భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమైక్య రామగుండం శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఏజెంట్లు ఢిల్లీ ధర్నాకి బయలుదేరి వెళ్లడం జరిగింది. లియాపి అధ్యక్షులు గుడికందుల రవి మాట్లాడుతూ... ఐఆర్డిఏ కేంద్ర ప్రభుత్వం, భారతీయ జీవిత బీమా అవలంబిస్తున్న మొండి వైఖరికి నిరసనగా బుధవారం రోజు ఢిల్లీలోని రాంలీల మైదానంలో జరిగే ధర్నాకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కటకం.సతీష్, అంబాల. బాబు, బూర్ల. దామోదర్, జనగామ. సదయ్య, చింతల శ్రీనివాస్ ,శనిగరపు రమేష్ ,అచ్చ వేణు, పోతుల నగేష్, ఆర్.రవి, వీ.తిరుపతిరెడ్డి, ఎం. సత్యం, ఈ.కనకయ్య, వి.బుచ్చిరాజం, బోల. చంద్రశేఖర్, సాదుల రమేష్ తో పాటు100 మంది తరలివెళ్లిన వెళ్ళినారు.

## మనిషికి పశువుకి తేడా తెలిపేదే చదువు

## జెడ్ పి హెచ్ ఎస్ వార్షికోత్సవ వేడుకలు

## విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ తీసుకున్న ఎస్పీ రావుల గిరిధర్




అమరచింత/ వనపర్తి జిల్లా ప్రతినిధి/ ( జనం రిపోర్టర్ ) : మనిషికి పశువుకి తేడా తెలిపేదే చదవని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా అమరచింత జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరిగిన పాఠశాల వార్షికోత్సవం (10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభకు) ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో హెచ్ఎం కృష్ణవేణి పాఠశాల వార్షిక ప్రగతిని చదివి వినిపించారు.



అనంతరం ఎస్పీ రావుల గిరిధర్ విద్యార్థుల మధ్యలోకి వెళ్లి స్వయంగా వారి ఇష్ట ఇష్టాలను భవిష్యత్తులో వారు ఏం కావాలనుకుంటున్నారో స్వయంగా ఆయన వారి మనోభావాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన ఏకలవ్యుడు, వివేకానందుడు, కృష్ణుడు వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. గురువులను దైవంగా భావించినప్పుడే విద్యార్థులు అభివృద్ధి లోకి వస్తారని అన్నారు, ఒక్కో విద్యార్థిని తన భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నాడో ఆయన వారితో కలిసిపోయి వారి మనోభావాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తే వారు భవిష్యత్తులో వృద్ధిలోకి వస్తారని అన్నారు. విద్యార్థులకు ఏం లక్ష్యాలు ఉన్నాయో ఉపాధ్యాయులు తెలుసుకోవాలని సూచించారు. అనంతరం సీఐ శివకుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో చదువు తమని ఏ స్థాయికి తీసుకొస్తుందో కొంతమంది మహానుభావుల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు షేక్ మహ్మద్, ఉపాధ్యాయులు దోమ శ్రీనివాసులు, అగ్రిప్ప, అనురాధ, వేణాచారి, వైదూర్య, చంద్రశేఖర్, శ్రీనివాస్, వరలక్ష్మి, వెంకట కృష్ణయ్య, కల్పన, మంజు లత, కవిత, పరమేశ్వర్ ,సునీత విద్యార్థులు పాల్గొన్నారు.

## , సాదాసీదాగా రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

## ఎజెండాలోని 64 అంశాలు ఏకగ్రీవం గా ఆమోదం

## పట్టణంలో వివిధ పనులకు

## కోటి 87 లక్షల 74 వేల రూపాయలతో ప్రతిపాదనలు




రేపల్లె, ( జనం రిపోర్టర్ ) : రేపల్లె పురపాలక సంఘం సాధారణ సమావేశం మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో సోమవారం జరిగింది ఎజెండాలో పొందుపరిచిన 62 అంశాలు టేబుల్ అంశంగా ప్రవేశపెట్టిన అజెండాలో రెండు అంశాలు మొత్తం 64 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించినట్లు ప్రకటించారు ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ ఏజెండాలోని అంశాలను వివరిస్తూ పట్టణాభివృద్ధికి ఒక కోటి 89 లక్షల 74 వేల రూపాయలతో అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపినట్లు ఆయన తెలియజేశారు వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని ఐదు సెంటర్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు పది లక్షల ఇరవై వేల రూపాయలను ఎజెండాలో పొందుపరచడం జరిగిందన్నారు త్రాగునీటి అవసరాలకు బోర్లు . ఇతర అవసరాలకు 12 లక్షల 50 వేల రూపాయలు సిసి రహదారుల అభివృద్ధికి 49 లక్షల అరవై తొమ్మిది వేలు పార్కుల అభివృద్ధికి 1932,000 శానిటేషన్కు 32 లక్షల 42వేలు. మురుగునీరుపారుదలకు 14 లక్షల 20వేలు నీటి సరఫరాకు 13 లక్షల రూపాయలు మంజూరుకు ఎజెండాలో పొందుపరచగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ వైస్ చైర్మన్లు టీకేవి గుప్తా, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు కార్యాలయ సిబ్బంది కౌన్సిలర్లు పాల్గొన్నారు

## చెయ్యని తప్పుకు సస్పెండ్ కు గురైన,

## ఎస్సీ కులానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

## లింగమల్ల శంకర్ పై సస్పెండ్ ఎత్తివేయాలి....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 17. మహిళా ఉపాధ్యాయురాలని కులం పేరుతో వేధించి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ఉపాధ్యాయులు అవసరాల కోసం ఒళ్ళు అమ్మకుంటారని అవమానించి, ఇబ్బందులకు గురిచేసిన ముగ్గురు నిట్టూరు గ్రామ ప్రభుత్వ హైస్కూల్ ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని,నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్ ని కలిసి వినతి పత్రం అందజేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో... 17- మార్చ్ -2025 న.నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ని, రామగుండం ఎన్టిపిసి గెస్ట్ హౌస్ లో కలవడం జరిగింది. పెద్దపెల్లి జిల్లా నిట్టూరు గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎస్సీ మాల కులానికి చెందిన ఉపాధ్యాయురాలని,ఎస్సీ కులం పేరుతో దూషణ చేస్తూ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయురాలను, అవమానించిన నిట్టూరు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులను తక్షణమే సస్పెండ్ చేసి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కింద అరెస్టు చేయాలని కమిషన్ సభ్యులకి ఇచ్చిన వినతిపత్రంలో కోరారు.మహిళ ఉపాధ్యాయురాలని ఎస్సీ ఎస్టీ కులం పేరుతో వేధించిన నిట్టూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో పనిచేస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులు రోహిత్ కుమార్, ఆర్. వినోద్, కె. సమ్మయ్య తక్షణమే ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని, అంతేకాకుండా కులం పేరుతో దూషించిన వారిని అరెస్టు చేయించాలని విజ్ఞప్తి చేశారు.ఎస్సీ ఎస్టీ,మహిళా ఉపాధ్యాయురాలని అవసరాల కోసం ఒళ్ళు అమ్ముకుంటారని, కులం పేరుతో వేధించిన ముగ్గురు ఉపాధ్యాయులను తక్షణమే సస్పెండ్ చేయాలి, సంబంధిత పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు డీఈఓ కు ఆదేశాలు ఇవ్వాలని, నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ కి, ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. తప్పు చేసిన వారు పాఠశాలలో విధులు నిర్వహిస్తుంటే ఎలాంటి తప్పు చేయని బాధిత ఉపాధ్యాయురాలి భర్త లింగమల శంకరయ్యను అకారణంగా సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. కుట్రపూరితంగా వ్యవహరించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేత వారి తల్లిదండ్రుల చేత ధర్నాలు చేయించి, లింగమల్ల శంకరయ్య పై తప్పుడు ఫిర్యాదు చేయించిన ఉపాధ్యాయులపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. నిట్టూరులోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కాని విద్యార్థినీ, విద్యార్థుల చదువు విషయంలో, పాఠశాలకు సంబంధించిన పుస్తకాల విషయంలో, ఏనాడు రోడెక్కని విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను రెచ్చగొట్టి ప్రభుత్వ పాఠశాలకు తాళం వేయించిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కలెక్టర్కు, డీఈఓ కు తగిన ఆదేశాలు ఇవ్వాలని, సంబంధిత ఉపాధ్యాయులను సస్పెండ్ చేయించాలని వినతిపత్రంలో కోరడం జరిగింది. నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ని కలిసిన వారిలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, కురుమ పల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య , సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మార్నింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రిటైర్డ్ ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ శ్రీ బూడిద రాజయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ , జిల్లా కమిటీ కో కన్వీనర్, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు ఆకునూరి బాల అంకుష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎక్కిరాల రమేష్, తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి...

రేపల్లె , ( జనం రిపోర్టర్ ) : ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వస్తున్న అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి, సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆర్డీవో రామలక్ష్మి అధికారులను ఆదేశించారు. స్థానిక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో రామలక్ష్మి మాట్లాడుతూ ప్రజా సమస్యలకు మెరుగైన పరిష్కారాలు చూపించాలనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తుందన్నారు. డివిజన్లో మొత్తం తొమ్మిది అర్జీలు అందయని తెలిపారు.మండలంలోని నెల్లూరు పాలెంకు చెందిన దున్న కోటేశ్వరరావు తన ఇంటి ముందు గల పంచాయతీ మురుగు కాలువ తూములు పూడ్చివేశారని దీంతో మురుగునీరు ఇంటి ముందు నిలబడుతుందని అర్జీని అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలో చదలవాడ శివరామకృష్ణ తన పొలమునకు సాగునీరు అందచేయవలసిందిగా కోరారు. మండలంలోని గుడ్డికాయ లంకకు చెందిన కొండపునేని సాయి లీల పట్టాదారు పాసుపుస్తకం నందు పేరును సరి చేయవలసిందిగా కోరుతూ అర్జీని అందజేసారు. భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామ కాపరిస్తులైన ముమ్మలనేని యామిని తమ భూముల యందు ఆర్వో ఆర్ కోర్టు నిర్వహించాలని కోరారు. భట్టిప్రోలు మండలం గొరిగిపూడికి చెందిన నాదెండ్ల పూర్ణచంద్రరావు తమ భూములను సర్వే చేయవలసిందిగా కోరారు. నిజాంపట్నం మండలం కూచినపూడి గ్రామం నుండి పుల్లగం శివకుమార్ భూములను సబ్ డివిజన్ చేయవలసిందిగా కోరుతూ అర్జీలు అందజేశారు. నగరం మండలం అల్లపర్రు నుండి గుత్తికొండ జయంతి బాబు తన భూములను డి మార్కేషన్ చేయవలసిందిగా అర్జీ అందజేసారు. కొల్లూరు మండలం అనంతవరం నుండి తాళ్లూరి కోటేశ్వరరావు పంచాయితీ డొంక నందు గల ఆక్రమణలను తొలగించవలసిందిగా కోరుతూ ఆర్జీ అందజేసారు. నిజాంపట్నం మండలం ప్రజ్ఞంకు చెందిన అడుసుమల్లి కృష్ణకుమారి ప్రజ్ఞ గ్రామంలో సుమారు పది ఎకరాల మాగాణి భూములు కలవని సదరు భూములు ప్రక్కన రొయ్యల చెరువులు ఉండటం వలన పంట నష్టం జరుగుతున్నదని అనధికారికంగా త్రవ్వబడిన రొయ్యల చెరువులపై చర్యలు తీసుకొని పంట నష్టం జరగకుండా చూడలని కోరారు. అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు అందజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

## వేసవిలోనూ తాగునీరు అందిస్తాం...



**రేపల్లె , ( జనం రిపోర్టర్ ) : పట్టణ ప్రజలకు వేసవిలోనూ సమృద్ధిగా తాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు తెలిపారు. వేసవి యాక్షన్ ప్లాన్ లో భాగంగా తాగునీటి అంశంపై ఆయన మాట్లాడారు. పట్టణలో తాగునీటిని ఉపయోగించుకునే ప్రజలకు వేసవిలో నీటి ఎద్దడి కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ కింద పట్టణంలో బోర్లు రిపేరు, కొత్త బోర్లు వేయటం, గుర్తించిన ప్రాంతాలలో చేతిపంపుల ఏర్పాటు, పట్టణంలోని వివిధ ప్రాంతాలలో బాటసారులు, ప్రయాణికుల కొరకు 11 ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అమృత పథకం లో భాగంగా పట్టణానికి 49 లక్షల రూపాయల గ్రాంటు మంజూరు అయిందని తెలిపారు. పట్టణానికి తాగునీటిని సరఫరా చేసే మెయిన్ పైప్లైన్ లీకేజీలను మరమ్మత్తు చేయనున్నట్లు చెప్పారు. పట్టణ ప్రజలు వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీటిని వృధా చేయకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పట్టణ అభివృద్ధికి ఒక కోటి 87 లక్షల 74 వేల రూపాయలు నిధులను కౌన్సిల్ సభ్యులు ఆమోదించిన తెలిపారు. సభ్యులు ఆమోదించిన 64 అంశాలలో ప్రధానంగా వేసవి చలివేంద్రాల ఏర్పాటు, పట్టణ అభివృద్ధి డ్రైనేజీల నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, కమ్యూనిటీ హెూమ్స్ నిర్మాణం, సిల్ట్ తీత చేతిపంపుల ఏర్పాటు, తాగునీటి సరఫరా మొదలగు అంశాలు ఉన్నట్లు చెప్పారు**

## జగనన్న కాలనీలు కాదు..! ఎన్టీఆర్ అర్బన్ కాలనీలు



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఇకపై జగనన్న కాలనీలకు, ఎన్టీఆర్ అర్బన్ కాలనీలుగా పేరు మార్చినట్లు మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు తెలిపారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 18 వ వార్డు అరుంధతి నగర్ లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ అర్బన్ కాలనీలలో 2900 మంది పేదలకు నివేసినా స్థలాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అయితే సుమారు 2000 మంది పేదలు ఇల్లు నిర్మించుకున్నారని చెప్పారు. 900 మంది పైచిలుకు పేదలు అసలు గృహాలు నిర్మించుకోలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందరికీ ఇళ్లు అందించాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరు ఇల్లు నిర్మించుకునేలా చర్యలు చేపట్టిందన్నారు. గతంలో ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న రూ 1,80,000 తో పాటు, ఎస్టి సామాజిక వర్గాల వారికి రూ.75000 ఎస్సీ, బీసీ సామాజిక వర్గాల వారికి రూ.50 వేల రూపాయలు అదనపు సాయం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇల్లు నిర్మించుకునే పేదలు డ్వాక్రా గ్రూపులో ఉన్నట్లయితే పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ నుండి మరో లక్ష రూపాయలు బ్యాంకు లోన్ ఇప్పించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. పట్టణంలో మెప్మా పరిధిలో ఉన్న సుమారు 684 మంది పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటివరకు ఇల్లు నిర్మించుకొని పేదలు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని ఉపయోగించుకొని గృహ నిర్మాణాలు చేపట్టాలని కోరారు

## వైసిపి పాలనలో భూ బకాసురులు

## కొండలు మింగారు... కుంటలు మింగారు

### పేదల భూములు, ప్రజల భములు ఆక్రమించారు

### వైసిపి నేతల అవినీతిని బయటకు తీస్తాం.

### మంత్రి అనగాని సత్యప్రసాద్



రేపల్లె , ( జనం రిపోర్టర్ ) : వైసిపి పాలనలో భూ బకాసురులు పేదల, ప్రభుత్వ ప్రైవేటు భూములను ఆక్రమించారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శాసనమండలిలో జరిగిన చర్చ సందర్భంగా వైసీపీ ప్రభుత్వ కాలంలో జరిగిన కుంభకోణాలపై మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో జరగని కుంభకోణం లేదని అన్నారు.ల్యాండ్, శాండ్, లిక్కర్, ఎడ్యుకేషన్, గనులు ఒక్కటేమిటీ అన్ని రంగాలలో అవినీతి చేశారని చెప్పారు. వైసీపీ నేతలు చేసిన అవినీతిని పూర్తి స్థాయిలో నిగ్గు తేలుస్తామని అన్నారు రెవెన్యూ వ్యవస్థను సైతం జగన్మోహన్ రెడ్డి అస్తవ్యస్తం చేశారని ఆరోపించారు. పురాణాల్లో ఒక్క బకారుసుడే ఉండేవాడని, జగన్ రెడ్డి పాలనలో ఒక్కో ఊరికి ఒకరిద్దరికి మించి బకాసురులు ఉన్నారని గుర్తు చేశారు. కొండలు మింగిన బకారుసలు కొందరయితే...కుంటలు మింగే పిల్ల బకాసరులు మరికొందరని ఎద్దేవ చేశారు. నాటి పాలకుల అక్రమార్జనకు ఆకలికి ప్రభుత్వ భూములు సరిపోలేదన్నారు. అటవీ భూములను ఆక్రమించారని ప్రవాస ఆంధ్రుల భూములను పత్తా లేకుండా చేశారని మండిపడ్డారు.పాలకుడు అంటే ప్రభుత్వ, ప్రజల ఆస్తులకు సంరక్షుడు వ్యవహరించాలిని అన్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం తన ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేల దగ్గర నుండి అందరూ భూ ఆక్రమణలకు పాల్పడ్డారని చెప్పారు. నేడు పాలకుడు అంటే ప్రజల ఆస్తులను దోచుకునే వాడన్నట్టుగా మారిందన్నారు. జగన్ రెడ్డి సర్కార్ లో ఉన్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి పెద్ద ఎత్తున భూ దోపడీకి పాల్పడ్డారని తెలిపారు. చిత్తూరు జిల్లా పులిచర్ల మండలం మంగళంపేట రెవెన్యూ గ్రామ పరిధిలోని 104 ఎకరాల భూమిని కబ్జా చేసి విలాసవంతమైన భవంతిని నిర్మించుకున్నాడని చెప్పారు. ఒక్క ప్రాంతంలోనే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన భార్య స్వర్ణలత, కొడుకు ఎంపీ మిధున్ రెడ్డి, తమ్ముడు ద్వారకానాథరెడ్డి, వారి బినామీల చెరలో దాదాపు 238 ఎకరాల భూములు ఉన్నట్లు ప్రభుత్వ తనిఖీల్లో వెలుగుచూసిందని వివరించారు. తిరుపతి నడిబొడ్డున ఏకంగా రూ.100 కోట్లకు పైగా విలువైన మూడెకరాల బుగ్గమఠం భూముల్ని ఆక్రమించి దాని చుట్టూ దర్జాగా ప్రహరీ గోడ కట్టేశాడని అన్నారు. చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం రాగానిపల్లి గ్రామంలో 982 ఎకరాల ప్రభుత్వ భూములను వైసీపీ ప్రభుత్వ కాలంలో పట్టాభూములుగా మార్చారు ఇందులో 600 ఎకరాలను మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరులు రాయించుకున్నారని తెలిపారు. తన కుంభకోణాలు బయటపడతాయని మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్లను తగులబెట్టించినది పెద్దిరెడ్డి అన్నారు. 55 ఎకరాల ప్రభుత్వ, అటవీ భూములను అక్రమించిన సకల శాఖల సలహాదారు సజ్జల రామక్రిష్ణారెడ్డ అని చెప్పారు. ప్రభుత్వ భూములతోపాటు దళిత భూములను అక్రమించుకున్న ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి చర్యలను ప్రస్తావించారు. 165 ఎకరాల పేదల భూములను మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ఆక్రమించుకున్నారని తెలిపారు. కడప జిల్లాల్లో జగన్ రెడ్డి బంధువుల భూ దందా..దాదాపు 400 ఎకరాలకు పైగా అక్రమణలు ఉన్నాయని చెప్పారు.వైజాగ్ లో జగన్ రెడ్డి అండతో రెచ్చిపోయిన విజయసాయిరెడ్డి.... పెద్ద ఎత్తున ప్రభుత్వ, ప్రయివేట్ భూముల ఆక్రమణకు పాల్పడ్డారని తెలిపారు. మాచర్లలో ప్రజల, ప్రభుత్వ భూములను చెరపట్టి వెయ్యి కోట్ల రూపాయలు పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి నొక్కేశాడని చెప్పారు. అగ్రిగోల్డ్ భూములను కొట్టేసిన మాజీ మంత్రి జోగి రమేష్ ఇలా ఎక్కడ భూమి కనపడ్డా అంగుళం వదలకుండా కబ్జా పెట్టిన జగన్ రెడ్డి మూక వీరి అరాచకానికి భీతిల్లిన ప్రజలు వైసీపీని ఎన్నికల్లో మట్టి కరిపించారని తెలిపారు. ప్రజలనుకూలంగా పాలిస్తున్న కూటమి ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం రద్దు చేసామన్నారు.భూ సంబంద సమస్యలన్నింటనిక తగిన పరిష్కారం కబ్జాదారులను అరికట్టేందుకు భూ కజ్జా నిరోధక చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు

## ప్రత్యేక పారిశుద్ధ్య పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.

### డ్రైనేజీలలో పూడికతీత పనులను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

## దోమలు బెడద ఎక్కువగా ఉన్నందున వార్డుల నందు ప్రతిరోజు ఫాగ్గింగ్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు




బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ) : బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల నందు ఈ రోజు ఉదయం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి పర్యటించారు.జి. బి. సి. రోడ్డు నందు పారిశుద్ధ్య పనితీరును పరిశీలించారు. పారిశుధ్య మెరుగుదలకు సంబంధించి తీసుకోవలసిన చర్యలను గురించి శానిటరీ ఇన్స్పెక్టర్లకు కొన్ని సూచనలు చేశారు. త్రాగునీటి సరఫరా గురించి అసిస్టెంట్ ఇంజనీర్ వారితో మాట్లాడారు. వార్డుల నందు ఎక్కడా కూడాను త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. లీకులను గుర్తించి వాటిని వెంటనే బాగు చేయాలన్నారు. దిగువ ప్రాంతాలకు ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా తప్పక నీటి సరఫరా చేయాలన్నారు. సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ పరిశీలించిన ఆయన క్యాంటీన్ పరిసరాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. 10వ తరగతి పరీక్షల ప్రారంభం సందర్భంగా స్థానిక పురపాలక సంఘ ఉన్నత పాఠశాలను పరిశీలించిన ఆయన పారిశుద్ధ్య పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. 5 వ సచివాలయ పరిధిలోని యాదవ పాలెం నందు ప్రత్యేక పారిశుద్ధ్య పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. డ్రైనేజీలలో పూడికతీత పనులను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. దోమలు బెడద ఎక్కువగా ఉన్నందున వార్డుల నందు ప్రతిరోజు ఫాగ్గింగ్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఈ పర్యటనలో వారి వెంట అసిస్టెంట్ ఇంజనీర్ జి.ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్. కరుణా,పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

# ప్రశాంతంగా మొదలైన పది పరీక్షలు



వేలేరుపాడు (జనం రిపోర్టర్) :వేలేరుపాడు ఉన్నత పాఠశాలలో వేలేరుపాడు లోని కస్తూరిభ, ఆశ్రమపాఠశాల మరియు వేలేరుపాడు ఉన్నత పాఠశాల లోనే పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మూడు పాఠశాలల విద్యార్థులు సోమవారం జరిగిన పదోవ తరగతి పబ్లిక్ మొదటి తెలుగు పరీక్షకు మొత్తం నూటా ముప్పై నాలుగు మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా నూటా ముప్పై మంది హాజరయ్యారు. మిగిలిన నలుగురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారని పాఠశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది.

# తెలంగాణ నిరుద్యోగులకి శుభవార్త... కీలక పథకం ప్రారంభించిన సర్కార్

కృతజ్ఞతలు తెలియజేసిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు - నాగ కిషోర్



(జనం రిపోర్టర్) :తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకం గా తీసుకొస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభం అయింది. సోమవారం అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన సందర్భంగా హర్షం వ్యక్తం చేసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు.. ఈ కొత్త పథకం ద్వారా నిరుద్యోగ యువత కు స్వాయం ఉపాధి కోసం రూ. 4 లక్షలు రుణాలు ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేసారు ..తెలంగాణ నిరుద్యోగ యువత కీ ఇంత చక్కటి కార్యక్రమం ని ప్రారంభించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క గారికి ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనన్న కీ తుమ్మల నాగేశ్వరావు గారికి అదేవిధంగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన అశ్వారావుపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగకిషోర్

# సిఎల్పీ లో మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సమావేశంలో పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్...





రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 17. కాంగ్రెస్ పార్టీ బీసీ బీసీ ఎమ్మెల్యేల తో ,సహచర మంత్రి కొండా సురేఖ తో సమావేశం.సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, ప్రకాష్ గౌడ్ ,ఈర్లపల్లి శంకరయ్య ,మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ నేడు శాసన సభలో బీసీ లకు స్థానిక సంస్థల్లో ,విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ బిల్లు ప్రవేశపెట్టనుండడంతో, బిల్లు సజావుగా అన్ని పార్టీల మద్దతు ఇచ్చేలా మాట్లాడాలని నిర్ణయం.దేశంలో మొదటి సారి చారిత్రాత్మక బీసీ రిజర్వేషన్లు పెంచుతూ బిల్లు ఆమోదం పొందిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క ,ఇతర మంత్రులతో కలిసి జాతీయ స్థాయిలో ఇతర పార్టీల నేతలను కలిసి రిజర్వేషన్ల పెంపు మద్దతు కోరాలని సమావేశంలో చర్చించడం జరిగింది.

# ఎన్నికల హామీ ప్రకారం వేతనాలు పెంచాలి -ఆశా కార్యకర్తల డిమాండ్ -తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



అశ్వారావుపేట, (జనం రిపోర్టర్) :అశ్వారావుపేట ఆశ వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం వేతనాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించే హామీలను అమలు చేయాలని, కనీస వేతనం రూ 18000 ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ ఆశ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అనేక ఆందోళన లు ఫలితంగా కమిషనర్ స్పందిస్తూ 50 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కల్పిస్తామని మట్టి ఖర్చులకు 50 వేల రూపాయలు ఇస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తామని సెలవులు ఇస్తామని టార్గెట్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చి నేటికీ నెరవేర్చలేదని అన్నారు. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఆశ వర్కర్ సమస్యలపై చర్చించి వారి సమస్యలు పరిష్కరించాలని ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తిచేసిన ఆశలకు ఏఎన్ఎం పోస్టులలో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని వెయిటేజ్ మార్కులు వెంటనే నిర్ణయించాలని ఆశలకు డ్యూటీలు వేసే సందర్భంగా వెహికల్ తో పాటు సిబ్బందిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతి నాగమణి తిరుపతమ్మ విష్ణుకుమారి మంగ చిలకమ్మా సునీత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి




చొప్పదండి, (జనం రిపోర్టర్) :విజయానికి అడ్డదారులు లేవు,విద్యార్థులు స్వయంకృషి పైనే ఆధారపడి,ఇతరులకు మార్గదర్శకంగా నిలవాలని మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ అన్నారు.మండలం లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో సోమవారం రోజున పదవతరగతి విద్యార్థులకు




వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి,మాజీ వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి సాంబయ్య మండల విద్యాధికారి బీక్షితుల శ్రీనివాస్ పాఠశాల శ్రేయోభిలాషి ఇప్పనపల్లి సాంబయ్య లు ముఖ్యతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ....విద్యార్థులు తల్లితండ్రుల కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని బాగా చదివి మంచిమార్కులు సాధించాలన్నారు. ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని వాటి కనుగుణంగా కృషి చేస్తూ వారు కోరుకున్న రంగంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన అన్నారు. అనంతరం కార్యక్రమం లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, జలాల్, పద్మ, పుష లత, సతనానారాయణ, శారద, షరీఫ్ పాషా, సుధారాణి, వీరెందర్, శారద, సమత, కృష్ణ, లక్ష్మి, విద్యార్థిని విధుర్థులు పాల్గొన్నారు.

# ఆదివాసీలకు సేవ చేయాలనే దృక్పథంతో పని చేయాలి - జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్



అశ్వరావుపేట, మార్చి 17(జనం):ఆదివాసి గిరిజన కుటుంబాలకు సేవ చేయాలని దృక్పథంతో అధికారులు పనిచేస్తున్నారని మారుమూల ప్రాంత కొండ రెడ్ల గిరిజన కుటుంబాలు తప్పనిసరిగా మీ యొక్క సమస్యలు అధికారులు దృష్టికి తీసుకొని పోయి కావలసిన పనులు చేయించుకోవాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. సోమవారం నాడు అశ్వరావు పేట మండలం రెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మరియు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాహ్య ప్రపంచానికి దూరంగా బతుకుతున్న కొండ రెడ్ల గిరిజన కుటుంబాలకు అన్ని విధాలుగా 100% సబ్సిడీతో వారికి కావలసిన రుణాలు అందజేయడం జరుగుతుందని, చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు పై చదువులు చదివే వరకు ఆర్థిక వెసులుబాటు కల్పించడం జరుగుతుందని అన్నారు. పై చదువులు చదువుకొని ఖాళీగా



ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు రంగాలలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. అలాగే ఐటీడీఏ ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు కొండ రెడ్ల గిరిజనులకు అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ పై చదువులు చదువుకొని నిరుద్యోగులైన యువతీ యువకుల కొరకు తప్పనిసరిగా జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అందుకు యువతీ యువకులు ఉన్న ఊరు వదిలి ఉద్యోగాలు చేయడానికి తప్పనిసరిగా పట్టణ ప్రాంతాలకు వెళ్లి కొత్త కొత్త విషయాలు తెలుసుకోవాలని, అలాగే తిరుమల గుంపు గ్రామంలోని కొండరెడ్ల గిరిజనులకు ఇళ్ల నిర్మాణం, సీసీ రోడ్లు, డ్రైనేజీల పనులు తప్పనిసరిగా చేయిస్తామని అన్నారు. అనంతరం మాట్లాడుతూ పిఓ బి. రాహుల్ మాట్లాడుతూ బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్న కొండరేడ్ల గిరిజన కుటుంబాలకు గత సంవత్సరం సెప్టెంబర్ మాసంలో ప్రతి కుటుంబానికి ఇంటింటికి సర్వే నిర్వహించి పీఎం జన్మన్ పథకంలో భాగంగా బ్యాంక్ అకౌంట్లు, ఆధార్ కార్డులు, జీవిత బీమా పాలసీ సంబంధించిన కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు ఏడు గ్రామాల కొండ రెడ్ల గిరిజన కుటుంబాలకు ప్రత్యేక సభలు నిర్వహించి అందరికీ ఇప్పించడం జరిగిందని, కొండరెడ్ల కుటుంబాలలోని పిల్లలకు బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు కొత్తగూడెం ఖమ్మంలో నడుస్తున్నాయని, ముందుగా పి వి టి జి పిల్లలకు అవకాశం ఇవ్వడం జరుగుతుందని, కొండరెడ్ల పిల్లలకు ఐటీడీఏ ద్వారా ఉన్నత విద్యకు అన్ని ఖర్చులు భరిస్తామని, ఐ టి డి ఏ పని చేస్తున్నది కొండ రెడ్ల కుటుంబాల సంక్షేమం కొరకు కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ట్రైకార్ ద్వారా రుణాలు అందజేస్తామని, ఏడు గ్రామాలలోని కొండరెడ్ల కుటుంబాలకు తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జి ఆర్ వి ట్రస్ట్ చైర్మన్ జలగం ప్రసాదరావు,ఆర్డీవో మధుసూదన్, డీఎఫ్ఓ కృష్ణ గౌడ్, ఎస్సీ ఎంపీడిసీసీఎల్ మహేందర్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏవో సున్నం రాంబాబు, డి ఈ బాపనయ్య, ఏ ఈ ప్రసాద్ మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో గౌడ్ లను ఎస్టీలుగా గుర్తించాలి

జాతీయ ఎస్టీ కమిషనర్ సభ్యులు హుస్సేన్ నాయక్ కి వినతి పత్రం అందజేత.... తిరుమల కుంట గౌడ్ సంఘం

అశ్వారావుపేట, మార్చి 17(జనం):ఏజెన్సీ లో ఉన్న గౌడులను ఎస్టీలుగా గుర్తించాలని కోరుతూ జాతీయ య.స్.టి కమిషనర్ సభ్యులు జాటోత్ ఉసేన్ నాయక్ తిరుమల కుంట గౌడ్ సంఘం నాయకులు వింత పత్రాన్ని అందజేశారు. సోమవారం నాడు అశ్వరావుపేట మండలం రెడ్డిగూడెం గ్రామానికి వచ్చిన ఆయనను గౌడ సంఘ నాయకులు కలిశారు. ఏజెన్సీ ప్రాంత గౌడ్ లపై జరుగుతున్న అన్యాయాన్ని ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా గౌడ్ సంఘం నాయకులు మాట్లాడుతూ..గ్రామ ఆదిమా స్థిర నివాసులు అయినా మేము ఏజేన్సీ వాసులు వ్రాయునది భారత రాజ్యాంగం 1950, 1956 సంవత్సరం ఆర్టికల్ 342 5వ షెడ్యూల్ సవరించి చట్టం 1976 /108 2.వో నెం 58.పీరియల్ నెం 7 ప్రకారం ప్రస్తుత జీవో ఎమ్.ఎస్.నెం.7 ప్రకారం అనగా ప్రస్తుతం జి.వో ఎమ్.ఎస్ నెం 5 2014 %డ% జి.వో. ఎమ్. ఎస్ నెం. 2. 2019 తెలంగాణ ప్రకారం ఏజేన్సీ ఏరియా గౌడులు షెడ్యూలు తెగ(ఎస్.బి) గా మన భారత రాష్ట్రపతి సంతకం తో పొందు పరచడం జరిగిందని అన్నారు.గత కొంత కాలంగా నుండి పై అధికారులను ఏజెన్సీ కుల ధ్రువీకరణ పత్రం కొరకు అప్లై చేసిన ఏజెన్సీ కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వడం లేదు మమ్ములను రెవెన్యూ ఎంక్వయిరి చేసి మాకు గాల భారత రాజ్యాంగం ప్రకారం ఏజెన్సీ గౌడులకు యస్.టి కుల ధ్రువీకరణ పత్రం ఇప్పించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం నాయకులు పానుగంటి శ్రీనివాసరావు, జుజ్జూరు దుర్గారావు, బుర్ర వెంకటేశ్వరరావు, గెడ్డం ఏసు,బొడ్డు సత్యనారాయణ, తైదర గౌడ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో టెన్త్ నాలుగు పరీక్షా కేంద్రాల్లో ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు

రాజవొమ్మంగి, మార్చి 16 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని పదవతరగతి నాలుగు పరీక్షా కేంద్రాల్లో 461 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయాల్సి ఉండగా 458 మాత్రమే పరీక్షలు వ్రాశారని ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారని రాజవొమ్మంగి మండల విద్యాశాఖ అధికారులు టి సూరారెడ్డి, సత్యనారాయణ దొర లు తెలిపారు అలాగే రాజవొమ్మంగి జిల్లా పరిషత్ హైస్కూల్లో అంగవైకల్యం కలిగిన గుమ్మల దేవి అనే విద్యార్థి తల్లితండ్రులు,ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సుశీల సహాయంతో ఆటోలో పరీక్షా కేంద్రానికి వచ్చి మనోధైర్యం కోల్పోకుండా ఆమె వీల్ చైర్ లో కూర్చుని మరో వ్యక్తి సహాయంతో పరీక్షా వ్రాసింది ఆమె పరీక్షా వ్రాసేందుకు సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు

# జడ్డంగిలో రామాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన

రాజవొమ్మంగి,మార్చి 16 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి మెయిన్ సెంటర్ సమీపంలో రామాలయం నిర్మాణంకు జడ్డంగి సర్పంచ్ కొంగర మురళి కృష్ణ రాజరాజేశ్వరి దంపతులు స్థానిక పురోహితులుచే సోమవారం శంకుస్థాపన పనులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మురళి కృష్ణ మాట్లాడుతూ త్వరితగతిన రామాలయం నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్నారు శ్రీరాముని దీవెనలు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు

# గోదావరి గోస కాదు దమ్ముంటే ఆర్ ఎఫ్ సి ఎల్ బాధితుల యాత్ర చెయ్ కోరు కంటి.....

కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్....



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 17. గోదావరిఖని నుండి దొర గడి ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కి పాదయాత్ర చేపట్టిన కోరు కంటి చందర్ నీ ఉద్దేశించి, కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ మాట్లాడుతూ... మిస్టర్ కోరుకంటి 420 గోదావరి గోస యాత్ర కాకుండా ఆర్ ఎఫ్ సి ఎల్ బాధితుల యాత్ర చేస్తే బాగుంటుందని, అదేవిధంగా నువ్వు పాదయాత్ర కాదు మోకాళ్ల యాత్ర చేసిన, పొర్లు దండాలు పెట్టుకుంటూ వెళ్లిన ప్రజలు నిన్ను నమ్మే పరిస్థితి లేరు, 10 సంవత్సరాలు ఎల్లంపల్లి ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులకు చుక్క నీరు ఇవ్వకుండా, మీ స్వలాభం కోసం పనిచేసే నాయకులు మీరైతే ప్రభుత్వం ఏర్పడ్డ 10 నెలల కాలంలోనే ఈ ప్రాంతంలో ఎత్తిపోతల పథకం పూర్తి చేసి, ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలని పనిచేసిన నాయకులు రాజ్ ఠాకూర్ అని, మా మంత్రి శ్రీధర్ బాబు ఒక లక్ష్యంతో తన నియోజకవర్గంతో పాటు మన జిల్లా, అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధి కొరకు చేస్తున్న అలుపెరగని పని విధానం అందరూ చూస్తున్నారని, ఇసుక దొంగ పుట్ట మధు నువ్వు మాట్లాడితే కొంగ దొంగ జపం గుర్తుకు వస్తుందని, మిమ్మల్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేరని హెచ్చరించారు.:- దమ్ముంటే అంతర్గాం కి రా రైతులకు నీళ్లు ఎట్లా ఇస్తున్నాము చూపిస్తా... మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగంగోదావరి గోస పేరుతో పాదయాత్ర చేస్తున్న కోరు కంటి ప్రచారం కొరకు కాకుండా, నీ రాజకీయ ఉనికి కోసం కాకుండా నిజం ఏంటో తెలుసుకోవాలంటే దమ్ముంటే అంతర్గానికి రా, ప్రతి ఎకరాకు రాజ్ ఠాకూర్ నాయకత్వంలో, శ్రీధర్ బాబు సహకారంతో ,రేవంత్ రెడ్డి ఆశీస్సులతో ఏ విధంగా నీరు అందిస్తున్నామో చూపిస్తాం. బిడ్డ నీది పాదయాత్ర కాదు దొర మెప్పుకొరకు చేస్తున్న ఉనికియాత్ర.:- కోరు కంటి నీది పాదయాత్ర కాదు అధికార దాహాయాత్రు డిసిసి ప్రధాన కార్యదర్శిపూదరి సత్తయ్య గౌడ్...గోదావరి గోస పేరుతో చేస్తున్న కోరు కంటి నీది పాదయాత్ర కాదు అధికార దాహయాత్ర 10 సంవత్సరాలు ప్రజలను కష్టపెట్టి అధికారం ఉందని అహంకారంతో, బలిసి ఈరోజు అధికారం కావాలని ఉనికి కోసం, పార్టీలోని మెప్పుకోసం దొరదగ్గర ని పేరు కోసం చేస్తున్న అధికార దాదయాత్ర అని ధ్వజమెత్తారు. ఈ పాత్రికేయ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఓబిసిఎల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, మాజీ ఎంపీపీ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఉరిమెట్ల రాజలింగం, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్య గౌడ్, రెండు మండలాల కోఆర్డినేటర్ గాదె సుధాకర్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముచ్చ కుర్తి రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ చేయాలంటే లైసెన్సు తప్పనిసరి! మద్యం తాగి డ్రైవింగ్ చేయొద్దు! ఏఎస్ఐ నాగరాజు హెచ్చరిక



నార్పల(జనం రిపోర్టర్) : డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆటోలను తిప్పొద్దండని అలాగే మద్యం తాగి డ్రైవింగ్ చేయొద్దని మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న ఆటో స్టాండ్ లోని ఆటో డ్రైవర్లను ఏఎస్ఐ నాగరాజు హెచ్చరించారు. మీరు మద్యం తాగి డ్రైవింగ్ చేయడం వల్ల ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తున్నారని, మరొక మారు నిబంధనలను అతిక్రమిస్తే తగు జరీమానాలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డ్రైవర్లను హెచ్చరించారు. గతంలో డ్రైవర్లందరికీ లైసెన్సులు తీసుకొచ్చుకోండి అని తెలిపినా కూడా మీరు మా మాటలు లెక్కచేయకుండా ఇప్పటికీ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తున్నారని తెలిపారు. అలాగే ప్రతి డ్రైవరు హెల్త్ చెకప్



చేపించుకోవాలని డ్రైవర్ల అందరిని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నాగరాజు తో పాటు జమిందార్ జాఫర్,హెడ్ కానిస్టేబుల్ సుంకన్న, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

క్షతగాత్రులను తన సొంత వాహనంలో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు



కరీంనగర్,(జనం రిపోర్టర్) :రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను చూసి కాంగ్రెస్ నాయకుడు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి చలించిపోయాడు. కరీంనగర్ నుండి వర్ధన్నపేట వెళ్తున్న నరేందర్ రెడ్డి ప్రమాదంలో గాయపడ్డ మొలంగూర్ గ్రామానికి చెందిన దండు కొమురయ్య ను, డానియల్ ను తన సొంత వాహనంలో హుటాహుటిన హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నాడు..కొమురయ్య నడుపుతున్న మోటార్ సైకిల్ ను పెద్దపల్లి నుండి వరంగల్ వైపు వెళ్తున్న డానియాల్ అనే వ్యక్తి రాయల్ ఇన్ ఫీల్డ్ వాహనంతో బలంగా ఢీకొట్టాడు. వివరాల్లోకి వెళితే శంకరపట్నం మండలం మొలంగురు గ్రామానికి చెందిన దండు కొమురయ్య 55. మొలంగూరు నుండి హుజురాబాద్ కు వెళుతుండగా మార్గమధ్యలో మొలంగూర్ పెట్రోల్ బంకు ఎదురుగా రాజీవ్ రహదారి పైన పెద్దపల్లి నుండి వరంగల్ వెళుతున్నటువంటి రాయల్ ఎన్ఫీల్డ్ డేనియల్ దండు కొమురయ్య బైకును వెనుక నుండి ఢీకొనడంతో దండు కొమురయ్య తలకు మరియు కుడి కాలుకు దెబ్బ తగలడంతో ఒక్కసారిగా కింద పడడంతో కరీంనగర్ నుండి వర్ధన్నపేటకు వెళ్తున్న నరేందర్ రెడ్డి , క్షతగాత్రులను హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సేవా గుణం, ఆరోగ్య రహస్యం....

## రేవా ప్రధాన కార్యదర్శి జన్మదినం సందర్భంగా వక్తలు....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 17. సట్టు ముత్యాలు రేవా ప్రధాన కార్యదర్శి 84వ. జన్మదినం ఎన్టీపీసీ రేవా ఆధ్వర్యం లో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వికాస కేంద్ర ఎన్టీపీసీ పి టి ఎస్ లో జరిగింది. ఈ సమావేశానికి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆకుల రాంకిషన్ అధ్యక్షత వహించారు. .ముత్యాలు అందరికీ ఆత్మీయుడు, సేవా గుణం అతని ఆరోగ్య రహస్యం అని అందరూ ప్రశంసించారు, అభినందించారు. కేక్ కట్టింగ్ అనంతరం రేవా సభ్యులు, మిత్రులు , వెల్ విషర్స్ పెద్దంపేట శంకర్, పంజా నర్సయ్య, నారాయణ రెడ్డి, కలవెని రాజమల్లు, సత్య నారాయణ, ఐలయ్య , సాంబ మూర్తి, కంరుద్దీన్ , మోహన్ , రెమ్మ రాజేశం, దేవేందర్ రెడ్డి, అంజయ్య, కొమ్ము గోపాల్, రత్నయ్య, సంఘం కార్యవర్గ సభ్యులు తిరుమల - సురేందర్ , దుర్గం నర్సయ్య, చెప్యాల శ్రీపతి రావు, లాలయ్య, డి ఎన్ పోచయ్య, హెచ్ వి గోపాల్ రెడ్డి, అధిక సంఖ్యలో రేవా సభ్యులూ పాల్గొన్నారు. ఇదే సమావేశం లో సీనియర్ విశ్రాంత ఉద్యోగి అంజయ్య ను సన్మానించడం జరిగింది.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మోపిదేవి



రేపల్లె, (జనం రిపోర్టర్) : రేపల్లె నియోజకవర్గం నిజాంపట్నం గ్రామంలో ఇటీవలకాలంలో కొప్పాటి జనార్దన్ తండిగారైన కొప్పాటి నాగేశ్వరావు (బోట్లు మేస్త్రీ గారు )కా దులం చేసారని తెలుసుకుని వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు మరియు మాజీ రాజ్యసభసభ్యులు గౌరవనీయులు శ్రీ మోపిదేవి వెంకటరమణారావు మరియు వారి సోదరులు మోపిదేవి హరనాథ్ బాబు

## పీసా కమిటీ

## ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతిపత్రం అందజేత

రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్) :అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలం పీసా కమిటీ సభ్యులు స్థానిక తాసిల్దార్ కు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు.మండలంలో గిరిజనేతరులు భూఆక్రమణలు,భూకబ్జాలు,పక్కాఇళ్ల నిర్మాణం వంటివి చేయడం పట్ల రెవెన్యూ శాఖ పరంగా వారికి నోటీసులు జారీ చేయాలని,కుల ధ్రువీకరణ పత్రాలు జారీ విషయంలో పీసా కమిటీ అంగీకరణ తప్పనిసరనీ, భూఅమ్మకాలు కొనుగోలు విషయాలను పీసా కమిటీ కి తెలియపరచాలని భూ పట్టా కలిగి ఉన్న గిరిజనేతరుల పక్కా ఇళ్ల నిర్మాణాలను నిలిపివేయాలని ఒకవేళ పక్కా ఇళ్లను నిర్మించిన వారికి నోటీసులు జారీ చేసి ఖాళీ చేయించాలని, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కట్టడాలను నిలిపివేయాలని, గ్రావెల్ ఇసుక,పునాదిరాళ్లు అక్రమ రవాణాలను శాఖా పరమైన నోటీసులు జారీ చేసి నిలిపివేయాలని,గిరిజన రైతులు పండించే ఫలాలను ప్రభుత్వం వారే కొని గిరిజనులను ఆదుకోవాలని, ప్రతి గ్రామంలోని పంట భూముల వివరాలను పొందుపరిచే విధంగా సచివాలయాలలో గ్రామ పటాన్ని ఏర్పాటు చేయాలని, ప్రతి గ్రామంలో ఉన్న గిరిజన ఇంటిపేర్ల జాబితాలను పొందుపరిచే నోటీసు బోర్డులో పెట్టాలని కోరుతూ లిఖిత పూర్వకంగా వినతిపత్రాన్ని అందజేశారు.

## ఆర్ జి -2 ఏరియా నుండి ఐఎన్టియుసి లో చేరికల పర్వం.....

## కండువా కప్పి యూనియన్ లోకి ఆహ్వానించిన ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్...



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 17. సోమవారం స్థానిక జనక్ భవన్ యందు ఐఎన్టియుసి ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో సి ఎచ్ పి, ఓసిపి-3 నుండి ఫోర్ మాన్ , కార్మికులు వివిధ యూనియన్ ల నుండి పెద్ద మొత్తంలో జనక్ ప్రసాద్ నాయకత్వానికి ఆకర్షితులై ఐఎన్టియుసి లో చేరడం జరిగింది,వారిని తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ , సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కండువా కప్పి సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి , జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ , జిల్లా అధ్యక్షులు దాస్, జాయింట్ జనరల్ సెక్రటరీ దేవులపల్లి రాజేందర్ , గడ్డం కృష్ణ , దశరథం, సెంట్రల్ సెక్రటరీ అనుమాండ్ల నవీన్ కుమార్ , వైస్ ప్రెసిడెంట్ ఆర్జీ-1 సదానందం , మధు సిద్దోజీ, మల్లికార్జున్, సురేష్ , సంగని రవి కుమార్, కోల శ్రీకాంత్, ఓంకార్, కృష్ణా, శ్రీనివాస్,రైసుద్దీన్, సందీప్,ఇస్మాయిల్, వెంకటేశం, అరుణ్, శ్రీనివాస్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సిబ్బంది బదిలీలకు గ్రీన్ సిగ్నల్

## జిల్లాల్లో బదిలీలు డ్వామా పీడీలకు అప్పగింత..!"

వికారాబాద్ జిల్లా ప్రతినిధి :(జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా పరిధిలోనిఉపాధి సిబ్బంది బదిలీలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ కృష్ణతేజ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఉపాధి హామీ పథకం డైరెక్టర్ బదిలీలకు మార్గదర్శకాలు విడుదల చేశారు. జిల్లాల్లో బదిలీలు చేపట్టేందుకు డ్వామా పీడీలకు అనుమతి మంజూరు చేశారు. ఈ నెల 15 నుంచి బదిలీల ప్రక్రియ ప్రారంభించి 20లోపు పూర్తిచేసి, కొత్త ప్రదేశాల్లో 22 నాటికి విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఉపాధి హామీ పథకంలోని ఎఫ్.టి.ఈ, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాల్లో పనిచేసే సిబ్బందికి ఆయా జిల్లాల్లో అంతర్గత బదిలీలకు అవకాశం కల్పించారు. డ్వామా కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది ఒకే సీటులో మూడేళ్లు సర్వీసు పూర్తి చేసి ఉంటే వారిని వేరే సీట్లకు బదిలీ చేయాలని పేర్కొన్నారు. సెప్టెంబరు 30 నాటికి రిటైర్ కాబోయే సిబ్బందిని మాత్రం బదిలీల నుంచి మినహాయించారు..

## సీతారామపురం క్లబ్ పై దాడి.

## 11 మంది అరెస్ట్. రెండు కార్లు, రూ.20,580లు. స్వాదీనం.

మొగల్తూరు, మార్చి 17 జనం రిపోర్టర్: మొగల్తూరు పోలీస్ స్టేషన్ పరిధి సీతారామపురం స్పోర్ట్స్ క్లబ్ పై 'సోమవారం రాత్రి పోలీసులు దాడి చేశారు. ఈదాడిలో జూదం అడుతున్న 11 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద గల రూ.20,580లు నగదు, రెండు కార్లు స్వాదీనం చేసుకున్నట్టు మొగల్తూరు ఎస్ఐ జి.వాసు తెలిపారు. రెండు మాసాల కిత్రం ఈ క్లబ్ పై దాడిచేసి జూదరులను అరెస్ట్ చేశారు. ఇక్కడ క్లబ్ ను ఎత్తివేయాలంటూ గ్రామస్థులు పీజీఆర్ఎస్ లో ఫిర్యాదులు చేశారు. సోమవారం రాత్రి ఈక్లబ్ పై జరిగిన దాడిలో నరసాపురం డిఎస్పీ శ్రీవేద నేరుగా పాల్గొన్నారు.

## అఖిలేష్ యాదవ్ డిమాండ్

## "ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ ప్రవేశ పెట్టాలి,"

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక,

## బాపట్లలో గ్రీవెన్స్ దాఖలు: మేధ శ్రీనివాసరావు



బాపట్ల జిల్లా:-(జనం రిపోర్టర్) :బాపట్ల జిల్లా బాపట్ల సోమవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (%ా+=ా% ) కార్యక్రమంలో సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు సహచర పార్టీ నాయకులతో కలిసి రాబోయే ఎన్నికలలో భారతదేశంలో ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ ప్రవేశపెట్టాలని గ్రీవెన్స్ దాఖ లు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూప్రస్తుత లోక్ సభ సభ్యుల సంఖ్యకు సంబంధించి భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీ తరువాత మూడవ అతిపెద్ద పార్టీ అయినటువంటి సమాజవాది పార్టీ జాతీయ అధ్యక్షుడు ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఇటీవల లోక్ సభలో మాట్లాడుతూ తమ పార్టీ ఉత్తర్ ప్రదేశ్ లోని 80 కి 80 లోక్ సభ స్థానాలు గెలిచి నప్పటికీ ఈవీఎంల కంటే తాను బ్యాలెట్ సిస్టం మాత్రమే ఉండాలని కోరుకుంటానని లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇతర ఇండియా అలయన్స్ కూటమి సభ్యుల హర్ష ద్వాన ల మధ్య ప్రకటించడం జరిగింది. నాడు బిజెపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈవీఎంలు వ్యతిరేకించిన విషయాన్ని గుర్తు చేస్తూ రాజ్యసభ ప్రోత్సహిత సభ్యుడు జీవీఎల్ నరసింహారావు ఈవీఎంల సామర్థ్యానికి సంబంధించి పుస్తకం కూడా రాసిన విషయాన్ని ఉదహరించారు అభివృద్ధి చెందిన అమెరికా ఇంగ్లాండ్ ఫ్రాన్స్ జర్మనీ తదితర దేశాలు ఈవీఎంలు ఎందుకు వాడటం లేదని ప్రశ్నించారు ఎలాన్ మస్క్ టెస్లా కంపెనీ సీఈఓ ఈవీఎంల వాడకము హై రిస్క్ తో కూడుకున్నది అని లో పోస్ట్ చేశారు ఇన్ని అనుమానాలు మరియు హ్యాకింగ్ సంబంధించి ఆరోపణలు మొదలైనవి ఉన్న దృష్ట్యా రాబోయే ఎన్నికలలో ఈవీఎంలు రద్దుచేసి బ్యాలెట్ తో ఎన్నికలు జరిపించాలని సమాజవాది పార్టీ డిమాండ్ చేస్తున్నట్టు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సమాజవాది పార్టీ నాయకులు మొర్ల చిన్న వెంకటేశ్వరరావు, కాంద్రు శరత్ కుమార్, జయ రావు, పేగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్ ప్లాన్

## నిధులను అందించడంలో పూర్తిగా వైఫల్యం

## :- డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమేశ్వర్



-పెగడపల్లి(జనం రిపోర్టర్) :జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాదిగ సంఘం లో జరిగిన డిహెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగినది ఈ సమావేశానికి డిహెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు మొణుగూరి హనుమంత్ అధ్యక్షతన డిహెచ్ పి ఎస్ సమావేశం ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ హాజరై మాట్లాడుతూ 2025,26 తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీ ఎస్టీలకు జనాభా దాబాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలని 22 శాతం ఉన్న దళితులకు కనీస ఇరవై శాతం బడ్జెట్లో కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత ప్రభుత్వం హయాంలో ఎస్సీ సబ్ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ప్లాన్ నిధులను ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు దారి మళ్లించడం జరిగింది ఇప్పుడున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించకుండా ఎస్సీ ఎస్టీలకు పూర్తిస్థాయిలో అందేలా చూడాలని ఇవి అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ స్వయం ఉపాధి పథకాలకు ఉపయోగించాలని ఎస్సీ ఎస్టీలకు దళితులకు న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు నిరుపేద అర్హులైనటువంటి నిరుపేద దళితులకు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు సాటి మనిషి నెత్తురులు చెమటగా మార్చి సాధించిన ఉత్పత్తిలో ఆదాయంలో అధిక భాగాన్ని మోసపూరిత విధానాలతో అనుభవిస్తున్నారు మోసపూరిత విధానాలతో అనుభవిస్తున్నారు పరణ జీవులుగా బ్రతుకుతున్న విలాస వంతమైన జీవితాన్ని గడుపుతున్నారు గత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్ ప్లాన్ నిధులను అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద అర్హులైనటువంటి దళితులకు అందేలా చూడాలని కోరారు నిరుపేద దళితులను గుర్తించి ఎస్సీ ఎస్టీలకు వినియోగించాలని అప్పుడే నిరుపేదలకు ఆర్థిక సమస్యలు పోయి పరిష్కారం అవుతాయన్నారు ప్రభుత్వము ఆచరణాత్మకంగా ఎస్సీ సప్లై నిధులను పటిష్టంగా అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో డిహెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు మణుగూరు హనుమంత్ జిల్లా నాయకులు శనిగర పు ప్రవీణ్ డిహెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాచర్ల సురేష్, రాస భూమయ్య,మణుగూరు గంగ నరసయ్య, బాలే లింగయ్య,నక్క దుబ్బయ్య, నక్క రాజయ్య, దుబ్బ కైలాసం, ఆ మెద గంగాధర్, బొల్లారం రాజం,బడుగు మురళి,బొల్లారం బాబు, మచ్చ అంజయ్య,తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

- బాపట్ల జిల్లా:-(జనం రిపోర్టర్) : ప్రగతిలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సీఎంతో జిల్లా కలెక్టర్ల రెండో సమీక్షలో చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలపై జిల్లా అధికారులతో సోమవారం ఆయన సమావేశం అయ్యారు. ప్రభుత్వ ప్రామాణికలను పరిగణనలోకి తీసుకుని అధికారులు పనిచేయాలని కలెక్టర్ చెప్పారు. అభివృద్ధి, ప్రజల సంక్షేమం ప్రామాణికంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో, చురుకుగా పనిచేస్తుందని, ఆ దిశగా అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. విద్యాశాఖ, రోడ్లు భవనాలు, ఐటిఐ, మహిళా శిశు, సంక్షేమ శాఖ, మునిసిపాలిటీలలో చెత్త నిర్వహణ, వైద్య విధాన పరిషత్ శాఖలు పనితీరు సరిగా లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడంలో సంబంధిత శాఖలు వెనుకబాటుపై ఆయన ఆరా తీశారు. అధికారుల పనితీరు మార్చుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నిర్లిక్తంగా ఉంటే సహించేది లేదని హెచ్చరించారు. గడువులోగా సాధించాల్సిన ప్రగతి నివేదికలను పట్టించుకోకపోవడం సరికాదన్నారు. లోపాలను సవరించుకుంటూ అధికారులు ముందుకు సాగాలని మార్గ నిర్దేశం చేశారు. వ్యవసాయం, ఉద్యాన పంటలు, ఆక్వా అనుబంధ రంగాలలో ఉత్పత్తులు, ఆదాయం పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. ప్రధానంగా సేంద్రియ వ్యవసాయంలో లక్ష్యాలు చేరుకోవడానికి రైతులను మరింత ప్రోత్సహించాలన్నారు. పంటల విస్తీర్ణం మరింత పెరగాలన్నారు. 42,864 మంది రైతుల అభ్యున్నతికి జిల్లాకు కేటాయించిన రూ.75.80 కోట్లు నిధులు సమర్థంగా వినియోగించాలన్నారు. రైతుల వివరాల నమోదులో 72% శాతం ఉండడం ఏమిటని ప్రశ్నించారు. సూక్ష్మ బిందు సేద్యంలో 71 శాతం పురోగతిని అధిగమించాలన్నారు. ఆక్వా పార్క్ నిర్మాణంపై ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. హ్యచరీలు, రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ల నుంచి రసాయనాల ఉద్ధారాలు, వ్యర్థాలు, వృధానీటి విడుదలలో నిబంధనలు పాటిస్తున్నారా లేదా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఇందుకోసం వివిధ శాఖల అధికారులను కమిటీగా నియమిస్తామన్నారు. రానున్న ఏడాదిలో 200 ఎకరాలలో మడ అడవులు అభివృద్ధి లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉచిత ఇసుక విధానంలో అక్రమాలు, అవినీతికి తావు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సూర్య ఘర్ పథకం కింద 53,105 దరఖాస్తులు రాగా తక్షణమే యూనిట్లను తక్షణమే స్థాపించాలన్నారు. కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థుల ఆధార్ నవీకరణ ప్రక్రియ జాప్యంపై అసహనం వ్యక్తం చేశారు. ఆధార్ నవీకరణ ప్రక్రియ వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఏరియా వైద్యశాలల్లో రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. పట్టణ ప్రాంతాలలో చెత్త సంపద కేంద్రాల నిర్వహణ సరిగా లేదన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు మెరుగుపరచాలన్నారు. చెత్త సంపద కేంద్రాలను సద్వినియోగం చేసుకునేలా అధికారులు ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ప్రతి ఇంటి నుంచే తడి పొడి చెత్త వేరు పరచడంపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. కుక్కల ఉత్పత్తిని నియంత్రించేలా వ్యాక్సినేషన్ ప్రక్రియ సమర్ధంగా చేపట్టాలన్నారు. కుక్కలను హింసించడం వంటివి చేస్తే సహించేది లేదన్నారు. మంచం పట్టిన వ్యాధిగ్రస్తుల పింఛన్ లబ్ధిదారుల విచారణ త్వరగా పూర్తి చేయాలన్నారు. మాదకద్రవ్యాల ఉత్పత్తి, విక్రయాలపై ఉక్కు పాదం వేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాపట్ల జిల్లాలో మాదకద్రవ్యాల విక్రయాలు జరుగుతున్నట్లు ఆరోపణ వస్తున్నాయని, సమగ్ర విచారణ చేసి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాల వారికి సబ్బుల తయారీ శిక్షణా .








బాపట్ల (జనం రిపోర్టర్) : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల, బాపట్ల వారు ఐ సి ఏ ఆర్ -షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ 2024-2025 సహకారంతో బాపట్ల జిల్లా ఈతేరు గ్రామంలో సోమవారం మూడవ సహజ సబ్బుల తయారీ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షతన డాక్టర్ ఇ గౌతమి ప్రధాన పరిశోధకురాలు ,సహ ప్రధాన పరిశోధకులు డాక్టర్ ఎస్ బ్లెస్సి సాగర్ ,కె సౌజన్య సహజ




సబ్బుల తయారీ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు . సహజ సబ్బుల తయారీ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ప్రధాన పరిశోధకురాలు డాక్టర్ ఇ గౌతమి మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమంలో గ్రామ ప్రజలకు సహజ సబ్బుల తయారీ శిక్షణను ఇస్తారని, శిక్షణ అనంతరం స్వయంగా సబ్బులను తయారు చేయొచ్చునని తెలిపారు. కృత్రిమంగా చేసిన సబ్బులు వాడకుండా సహజంగా సబ్బుల తయారీ చేసుకుని చర్మవ్యాధులు రాకుండా చూసుకోవచ్చునని, గృహిణులకు ఒక యూనిట్ పెట్టడానికి చదువు గాని లేదా ఆర్థిక స్తోమత గాని అవసరం లేదు అని బ్లిస్ బ్లూమ్ హెర్బల్స్ లక్ష్మి సోము తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 116 మంది గ్రామస్తులు పాల్గొని సహజ సబ్బుల తయారీ శిక్షణ పొందడం జరిగింది. షెడ్యూల్డ్ కులాల వారి ఆదాయ ఉత్పత్తి మరియు జీవనోపాధి మెరుగుదల కొరకు జరిగిన మూడవ శిక్షణా కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, ఈతేరు గ్రామ ప్రజలు మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజల సమస్యలు తీర్చడమే కాకుండా వారి ఆకలి తీర్చే కార్యక్రమం

అక్షయ పాత్ర ద్వారా భోజనం తయారు చేయించి

అందించే కార్యక్రమం జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి.





బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ) : బాపట్ల, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజల సమస్యలు తీర్చడమే కాకుండా వారి ఆకలను తీర్చే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చేపట్టారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సమస్యలు విన్నవించు కోవడానికి వచ్చే అర్జీదారులకు జిల్లా కలెక్టర్ భోజన సౌకర్యాలను కల్పించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి దాదాపు రెండు మూడు వందల మంది ప్రతి సోమవారం వస్తూ ఉంటారు. ప్రజా సమస్యలపై సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజల సమస్యలను చూసి చలించిన జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ కొచ్చే ఆర్జీదారులకు భోజన సౌకర్యాలు కల్పించాలనే ఆలోచనకు రూపకల్పన చేశారు. అందులో భాగంగా ఈరోజు జిల్లా కలెక్టరేట్లో దాదాపు 200 మందికి అర్జీదారులకు భోజన సౌకర్యాలను అక్షయ పాత్ర ద్వారా భోజనం తయారు చేయించి అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "జిల్లాలోని మిర్చి పంటను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు" జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ) : బాపట్ల, జిల్లాలో మిర్చి పంటను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన మిర్చి పంటను కొనుగోలు చేయాలని రైతులు అర్జీ ఇచ్చారన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ తెలియజేశారు. జిల్లాలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించ డానికి తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను గడువులోగా పరిశీలించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పరిష్కరించిన అర్జీలను అప్లోడ్ చేయాలని ఆయన అన్నారు. గ్రామ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పరిష్క రించిన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందారలేదని విషయాలను తెలుసుకొని వాటిని ప్రభుత్వానికి ఫీడ్ బాక్ రూపంలో ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రభుత్వం వద్ద ఉన్న మిస్సింగ్ ఎంప్లాయ్ డేటాలో ఉద్యోగుల వారి కుటుంబాల వివరాలను వెంటనే అప్లోడ్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలులో వచ్చిన అర్జీలు అన్నిటిని కూడా పంచాయతీ కార్యదర్శి లాగిన్ లో చెక్ చేసుకోవాలని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యలు తమకు ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలను ఇప్పించ వలసిందిగా కోరుచు అర్జీ ఇచ్చారన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వానికి రిటైర్ ఉద్యోగుల సమస్యలపై నివేదికను ఇస్తామని ఆయన చెప్పారు. జిల్లాలో జర్నలిస్ట్ యూనియన్ పాత్రికేయులకు ఇంటి స్థలాలు కేటాయించా లని జిల్లా కలెక్టర్ అర్జీ ఇచ్చారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ రెవెన్యూ అధికారులకుభూములు పరిశీలించ వలసిందిగా ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా 8మందివిభిన్న ప్రతి భావంతులకు35 వేల రూపాయల విలువైన ల్యాప్ టాప్ లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా అధికారులకు జిల్లా కలెక్టర్ బహుమతుల నుపంపిణీ చేశారు. నాటు సారా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నాటు సారా సేవించడం ఆరోగ్యాని కి హానికరం నాటు సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ అని వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్ ,బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ దేవదత్తు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ పద్మజ, జిల్లా మహిళాశిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా,గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. వెంకటేశ్వరరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి విలియమ్స్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమము నిర్వహించిన బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి.

**ఫిర్యాదుదారులు పట్ల సహృదయ భావనతో వ్యవహరించాలి.**
**నిర్దేశించిన గడువులోపు సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించాలి.**
**జిల్లా ఎస్పీ తుషార్ డూడి**



బాపట్ల జిల్లా:- (జనం రిపోర్టర్) :ఫిర్యాదుదారులు పట్ల సహృదయ భావంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులకు తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం మరియు గ్రామానికి చెందిన 60 సంవత్సరాల వయస్సు కలిగిన మాజేటి శంకర్ కుమార్ అను వ్యక్తి కాలికి గాయమై నడవడానికి ఇబ్బంది పడుతు తన సమస్యను చెప్పుకోవడానికి జిల్లా ఎస్పీ నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చినాడు. సిబ్బంది ద్వారా విషయం తెలుసుకున్న ఎస్పీ స్వయంగా అతడి వద్దకే వెళ్ళి అతడి సమస్యను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు ఎంతో భాదతో వారి సమస్యల పరిస్కారం కోసం పోలీస్ కార్యాలయాలకు వస్తుంటారని, వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించి సహృదయ భావంతో మాట్లాడి వారి సమస్యలను విని వాటిని పరిష్కారం చేస్తామనే భరోసా వారికి కల్పించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్జీలను చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణిత గడువులోపు సమస్యలను పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు, ఇతర సమస్యలతో 54 మంది అర్జీ దారులు తమ సమస్యలు స్వయంగా విన్నవించుకున్నారని, వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు పంపడం జరిగిందని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పిజిఆర్ఎస్ సెల్ ఎస్ఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులను కలిసిన : సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సిపిఐ నాయకులు



వేలేరుపాడు (జనం రిపోర్టర్) :పెదవాగు ప్రాజెక్ట్ సందర్శనకు సోమవారం జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు గుమ్మడవల్లి గ్రామానికి వస్తున్నారన్న సమాచారం సిపిఐ జిల్లా కార్యవర్గానికి తెలియడం తో వారు కమిషన్ సభ్యులు లను కలవడం జరిగింది, కలిసిన వారిలో మండల కార్యదర్శి రాము మరియు రామవరం సర్పంచ్ పిట్టా, ప్రసాద్ ఉన్నారు, ఎస్టీ కమిషన్ సభ్యులకు వేలేరుపాడు మండలం లోని మేడేపల్లి, రామవరం కొంతమేర కుక్కునూరు మండలంలోని గుండంబోరు, లచ్చుపేట మొదలైన గ్రామాలకు తెలంగాణ లోని అశ్వారావుపేట మండలం పెద వాగు ప్రాజెక్ట్ లోని నీరే ఈ యొక్క ప్రాంతపు రైతులకు జీవనాదారం అని త్వరితగతిన ప్రాజెక్ట్ గండిని పూడ్చి రైతులకు నీరందించాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ కి వెలేరుపాడు రైతాంగం తరపున సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య వినతి పత్రం అందించడం జరిగింది.ఈ యొక్క సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రమణ రాజు, సిపిఐ నాయకులు నాగేశ్వరరావు, అర్జున్, కామయ్య తదితరులు ఉన్నారు.

## ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) : ఎర్రగట్టు గుట్ట శ్రీ శ్రీ శ్రీ స్వయంభు వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుతొలుత ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే నాగరాజు ని పూర్ణకుంభంతో స్వాగతం పలికారుఅనంతరం ఎమ్మెల్యే ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారుఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అరెల్లి లింగస్వామి, డైరెక్టర్లు మరియు టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మానీ శేకర్ రావు, మాజీ కార్పొరేటర్ జక్కుల శ్రీనివాస్, ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, వీసం సురేందర్ రెడ్డి, మార్క రాజు, చిర్ర రాము, సంతోష్, గడ్డం అరుణ్,వరుణ్, సుమంత్ తో పాటు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విశ్రాంతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



నరసాపురం మార్చి 17 జనం రిపోర్టర్:ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిషన్ ను ఏర్పాటు చేసి కమిషనర్ నియమించాలని ఐ ఆర్ ప్రకటించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నర్సాపురం ఎమ్మార్వో రాజరాజేశ్వరి ఆర్డిఓ దాసిరాజులకు వేరువేరుగా వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు ఆత్మూరు వెంకట నరసయ్య మాట్లాడుతూ ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించవలసిన పిఆర్సి బకాయిలను వెంటనే చెల్లించాలని అనేకమంది రిటైర్డ్ ఉద్యోగులు ఆ బెనిఫిట్ ను పొందకుండానే చనిపోతున్నారని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని హెల్త్ కార్డుల పై హాస్పిటల్స్ లో వైద్యం చేయలేమని చెబుతున్నారని వృద్ధాప్యంలో ఉన్న తమకు ప్రభుత్వం ఇవ్వాల్సిన బెనిఫిట్ లు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఎమ్మార్వోలు మీసాల సత్యనారాయణ, సుధీర్, రాజేంద్రప్రసాద్,బుడితి దిలీప్, రిటైర్డ్ ఎంఈఓ చీర్ల. తదితరులు పాల్గొన్నారు.

## వేగేసన నరేంద్ర వర్మ చేతుల మీదుగా చలివేంద్రం ఏర్పాటు



జనం రిపోర్టర్ - బాపట్ల జిల్లా:- చలివేంద్రం ఏర్పాటు పాత బస్టాండ్ వద్ద వేణు ఫెర్టిలైజర్స్ వారి సౌజన్యంతో కీర్తిశేషులు చంద్ర ద్రపాటి సత్యనారాయణ ధర్మపత్ని రంగనాయకమ్మ జ్ఞాపకార్థం, వారి కుమారులు ఉదయలక్ష్మి దంపతులు ప్రజల దహర్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. శాసనసభ్యులు వేగేసన నరేంద్ర వర్మ చేతుల మీదుగా సోమవారము ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, ఆర్టీసీ డిఎం బి. శ్రీమన్నారాయణ, వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ మెంబర్లు జి. సోమయ్య, వక్కలగడ్డ శ్రీనివాసరావు, కొలను మోహన్, వి కనస మూర్తి, జిట్టా శ్రీనివాసరావు, బుర్ల రామ సుబ్బారావు, కొత్త మాసు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఆశా వర్కర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి



ఇబ్రహీంపట్నం

తహసిల్దార్ కార్యాలయం లో వినతి పత్రం అందజేత

**ఇబ్రహీంపట్నం, మార్చి 17 జనం రిపోర్టర్ : అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000/-లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి. ప్రమోషన్, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని తహసిల్దార్ ఆఫీసులో డిప్యూటీ తహసిల్దార్ ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18,000/-లు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు రాష్ట్రంలో నిరవధిక సమ్మె చేశారు. సమ్మె సందర్భంగా (ది.09-10-2023న) హైదరాబాద్, కోఠి కమీషనర్ ఆఫీస్ ముందు వేలాది మంది ఆశా వర్కర్లతో ధర్నా నిర్వహించాం. ధర్నా సందర్భంగా ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు గారు ఆశా యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపారు. కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు.ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన కమిటీ ఆశాల సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. డైరెక్టర్ గారి హామీ ప్రకారం అక్టోబర్ 9న ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెను విరమించారు. వీటితో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీనిచ్చింది. 2024 ఫిబ్రవరి 9న, జూలై 30న, డిసెంబర్ 10న ఆరోగ్య శాఖ కమీషనర్ ఆఫీస్ ముందు ఆశాల ధర్నా, చర్చల సందర్భంగా కమీషనర్ గారు స్పందిస్తూ రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని, ఇతర సమస్యల పైన ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలియజేశారన్నారు. పై హామీల్లో ప్రింటెడ్ రిజిష్టర్స్ ఇచ్చారు. స్పూటం డబ్బాలు మోయటం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇతర సమస్యలు నేటికీ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయలేదు. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు ఈ సంవత్సర కాలంలో మంత్రులకు, ఎంఎల్ఎలకు, ఉన్నతాధికారులకు ఆశాలు అనేక విజ్ఞప్తులు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 17 రోజులు బస్సు జాతా కూడా నిర్వహించారు. నిరంతరం అనేక ఆందోళనా-పోరాటాలు నిర్వహిస్తున్నారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నామన్నారు. పై అంశాలను పరిశీలించి, పరిష్కారం చేయాలని, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000/-లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి. పిఎఫ్, ఈఎస్ఐఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి. ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు, ఏఎన్ ఎం పోస్టుల్లో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలి. వెయిటేజీ మార్కులు వెంటనే నిర్ణయించాలి. గత 15 రోజుల సమ్మె హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు, 30న డిశెంబర్ 10న ఆరోగ్య శాఖ కమీషనర్ గారు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయా, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు మట్టి ఖర్చులు రూ.50 వేలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి. డిశెంబర్ 10న ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆదివారం మరియు పండుగలకు సెలవులు నిర్ణయిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి. డిశెంబర్ 10న ఇచ్చిన హామీ ప్రకారం ఏఎన్సీ, పిఎన్సి తదితర టార్గెట్లు రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలి. ఇస్తున్న పారితోషికాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలి. ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలి. 6 నెలలు మెడికల్ సెలవులు ఇవ్వాలి. గత ప్రభుత్వ హామీ ప్రకారం ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి. ఆశాలకు పూనమ్ క్లాత్తో కూడిన క్వాలిటీ యూనిఫామ్ మరియు ఎండాకాలంలో కాటన్ యూనిఫామ్ ఇవ్వాలి. ఆశాలు చేస్తున్న పారితోషికం లేని పనులన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి. 2021 జూలై నుండి డిశెంబర్ వరకు నెలల పిఆర్సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలి. 2022, 2023, 2024 సం?ల లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి. 2024 మార్చి 3-5 వరకు 3 రోజుల పల్స్ పోలియో డబ్బులు చెల్లించాలి. ఇప్పటివరకు లేని ఆసుపత్రుల్లో వెంటనే ఆశాలకు రెస్టూం ఏర్పాటు చేయాలి. ఇప్పటికే కేటాయించిన ప్రాంతాల్లో ఇతరులకు ప్రవేశం ఉండకూడదని ఆదేశాలు జారీ చేయాలి. ఆశాలకు పని భారం తగ్గించాలి. పారితోషికం లేని పనులు చేయించకూడదు%శ్రీ%. ఆశాలకు డ్యూటీలు వేసే సందర్భంగా వెహికల్తో పాటు సిబ్బందిని ఏర్పాటు చేయాలి. ఈ డిమాండ్ లను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.**

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com